TGTEL/25/A4111

# మంచితనం

జర్నలిస్ట్

MANCHITANAM JOURNALIST DAILY

దినపత్రిక




manchithanamjournalist.online

ఆదివారం, ఆగస్టు 02 2026, సంపుటి : 03 సంచిక : 17 - పేజీలు - 8 వెల : 5 రూ/..

## అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాల నిరోధానికి చట్టం తెస్తాం



**హైదరాబాద్, ఆగస్టు 1 :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో సెలక్ట్ కమిటీ సమావేశం ఈరోజు(శనివారం) జరిగింది. సెలక్ట్ కమిటీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చించింది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఓ నివేదికను సమర్పించే దిశగా ఈ కమిటీ కార్యాచరణ రూపొందించనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కమిటీ సభ్యులు దానం నాగేందర్, మధుసూదన్ రెడ్డి, యశస్విని రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కోవా లక్ష్మి, కూనంనేని సాంబశివరావు, మాణిక్ రావు పాల్గొన్నారు. మరోసారి హేట్ బిల్, స్పీచ్ బిల్లు కాపీలను సభ్యులందరికీ చైర్మన్ పొన్నం ప్రభాకర్ ఇచ్చారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. వారం రోజుల్లో మరోసారి తమ కమిటీ సమావేశం కానుందని తెలిపారు. వచ్చే సమావేశంలో సభ్యులందరీ నుంచి సూచనలను తీసుకుంటామని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాల నిరోధానికి చట్టం తీసుకువస్తామని స్పష్టం చేశారు. శాసనసభలో విద్వేషపూరిత ప్రసంగాలు చేయకుండా తమ కమిటీ నివేదిక సిద్ధం చేస్తుందని తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలతో పాటు సమాజంలో పేరొందిన వారి సలహాలు తీసుకుంటామని అన్నారు. వ్యక్తుల గౌరవం కాపాడే విధంగా తమ కమిటీ నివేదిక ఉంటుందని వివరించారు. భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## తెలంగాణ రైజింగ్. కొత్త శిఖరాలకు రాష్ట్రం

- పెట్టుబడులు, ఉపాధితో వేగంగా అభివృద్ధి..
- పెట్టుబడులకు రెట్టింపు ఆదాయం వస్తుందని రేవంత్ రెడ్డి భరోసా
- పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములు ఇస్తున్నామన్న ముఖ్యమంత్రి
- రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ లేదన్న సీఎం



**హైదరాబాద్, ఆగస్టు 1:** తెలంగాణ ఆర్థికాభివృద్ధి కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, గతేడాదితో పోలిస్తే రూ.38,900 పెరిగిందని ఆయన వెల్లడించారు. ఒకే ఏడాదిలో 10.23 శాతం వృద్ధి నమోదు చేయడం తెలంగాణ ఆర్థిక వృద్ధికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వార్తా కథనం సంబంధిత స్క్రీన్ షాట్‌ను ఎక్స్‌లో షేర్ చేశారాయన. దేశంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచిందని పేర్కొంటూ.. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన, పరిశ్రమల అభివృద్ధి, ఆర్థిక వృద్ధి కారణంగానే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విధానపరమైన పాలన, పారదర్శక నిర్ణయాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం వల్ల తెలంగాణ అభివృద్ధి వేగంగా సాగుతోందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ అభివృద్ధి ఫలాలు ముఖ్యంగా మహిళలు, రైతులు, యువతకు చేరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్దంలో నెలకొన్న నిరాశను తొలగించి ప్రజల్లో కొత్త ఆశావాదాన్ని నింపామని, తెలంగాణను దేశంలో అభివృద్ధికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రానున్న సంవత్సరాల్లో మరిన్ని పెట్టుబడులు, ఉపాధి అవకాశాలతో తెలంగాణ మరింత పురోగతి సాధిస్తుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్వర్ణాంధ్ర విజన్‌కు శుభదినం



**భోగాపురం:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, స్వర్ణాంధ్ర విజన్ సాకారానికి ఇవాళ అత్యంత కీలకమైన రోజు అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంతో పాటు రాష్ట్రంలో మొత్తంగా రూ. 18 వేల కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ఆయన ప్రకటించారు. ఉత్తరాంధ్ర యువత ప్రగతికి ఈ సరికొత్త ఎయిర్ పోర్టు ఒక రన్‌వేలా, లాంచ్ ప్యాడ్‌లా పని చేస్తుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. స్వర్ణాంధ్రతో పాటు వికసిత్ భారత్ సంకల్పాన్ని నెరవేర్చే లక్ష్యంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల డబుల్ ఇంజిన్ సర్కార్ రాత్రింబవళ్లు శ్రమిస్తోందని వెల్లడించారు. ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవాలను స్మరిస్తూ ప్రసంగం ప్రారంభించిన ప్రధాని మోదీ, గిరిజనుల హక్కుల కోసం ప్రాణాలర్పించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు నడయాడిన నేలపై ఆయన పేరుతోనే ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. గతంలో కేవలం ఒకే కుటుంబం పేర్లు ఎయిర్ పోర్టులకు పెట్టే పద్ధతిని మార్చి, దేశ సంస్కృతిని గౌరవిస్తూ అయోధ్యలో వాల్మీకి పేరు, ఇక్కడ అల్లూరి పేరు పెట్టామని గుర్తు చేశారు. దేశంలో గతంలో 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్యను 166కు పెంచడం ద్వారా చిన్న చిన్న విమానయాన సేవలను విస్తరించామన్నారు.

## ఏ యాక్టర్ల ఫోన్లు ట్యాప్ కాలేదన్నారు.




**హైదరాబాద్ :** సోషల్ మీడియా ద్వారా ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మీడియాలో, సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ వస్తే అవును తప్పకుండా (ఫ్యాక్ట్ చెక్) నిజాలను నిర్ధారించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నవతెలంగాణ దినపత్రిక 11వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సెమినార్‌లో 'రాజ్యాంగం--ప్రజాస్వామ్యం--పత్రికా స్వేచ్ఛ' అంశంపై కేటీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రగతి భవన్‌లో కేసీఆర్ క్యాంప్ ఆఫీస్ పెడితే 150 బెడ్‌రూమ్‌లున్నాయని ప్రచారం చేశారు..మరి ఇప్పుడక్కడ ఎవరుంటున్నారు..? ఉన్నాయా 150 బెడ్‌రూమ్‌లు. అందులో బంగారు కప్‌బోర్డులున్నాయన్నారు. ఆ ఫేక్ న్యూస్ వ్యాపింపచేసింది ఎవరు.. రూ.84 వేల కోట్ల ఖర్చయిన కాళేశ్వరం ప్రాజెక్టును రూ.లక్ష కోట్ల కుంభకోణమని ప్రచారం చేశారు. అది ఫేక్ న్యూస్ కాదా..? ఇవన్నీ కూడా ఖచ్చితంగా ప్రశ్నించాలన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఎవరో సినిమా యాక్టర్ల ఫోన్లు మీడియాను అడ్డం పెట్టుకుని ట్యాప్ చేశామని ప్రచారం చేశారు.. ఫోన్ ట్యాపింగ్‌లో నన్ను విచారణకు పిలిస్తే పోయాను.

## కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు బిగ్ అలర్ట్




**హైదరాబాద్ :** రాష్ట్రంలో పోలీస్ రిక్రూట్‌మెంట్ ఆన్‌లైన్‌దరఖాస్తుల స్వీకరణ తేదీలను తెలంగాణ పోలీస్ నియామక మండలి ప్రకటించింది. ఆగస్టు 19వ తేదీ ఉదయం 8 గంటల నుంచి దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని తెలిపింది. సెప్టెంబర్ 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది. దరఖాస్తులను అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే స్వీకరిస్తు న్నట్లు వెల్లడించింది. ఎస్సై పోస్టులకు రూ.750 (ఎస్సీ/ ఎస్టీ), రూ.1,500 ఇతరులకు ఫీజు ఉంటుందని తెలంగాణ పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు పేర్కొంది. 7,437 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ : తెలంగాణ రాష్ట్రంలో 7,437 కొలువుల భర్తీకి టీఎస్ఎల్‌పీఆర్‌బీ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. పోలీస్, ఫైర్, జైళ్లు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్) శాఖలకు సంబంధించి వేర్వేరుగా 4 నోటిఫికేషన్లు వెలువరించింది. వీటిలో సబ్ ఇన్‌స్పెక్టర్, ఏఎస్సై, కానిస్టేబుల్ పోస్టులు మొత్తంగా 7 వేలకు పైగా పోలీసు కొలువులు ఉన్నాయి. అప్లికేషన్? ప్రొఫార్మాను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచనున్నట్లు పోలీస్ ఉద్యోగాల నియామక మండలి ఛైర్మన్ శ్రీనివాస రావు ఇటీవలే వెల్లడించారు. అభ్యర్థులు పీఎంటీ, పీఈటీ ప్రమాణాలు సరిగా ఉన్నట్లు నిర్ధారించుకున్న తర్వాతే పరీక్షలకు హాజరు కావాలని ఆయన సూచించారు.

## ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు నాంది పలికింది ఇకపై దశ, దిశ మారతాయి



**భోగాపురం:** అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుతో ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు నాంది పలికిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎలుగెత్తి చాటారు. భోగాపురం ఎయిర్ పోర్టును ప్రధాని మోదీ జాతికి అంకితం చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఉత్తరాంధ్ర శక్తికి నిదర్శనం ఈ ఎయిర్‌పోర్టు అని అన్నారు. భూములిచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్నానని తెలిపారు. కర్షకులు కేవలం భూములు ఇవ్వలేదని, ఈ ప్రాంతానికి ఓ బంగారు భవిష్యత్తును ఇచ్చారని ఆయన కొనియాడారు. ఈ ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్రకు ఓ మణిహారమని, దీని ద్వారా ఈ ప్రాంత ప్రజల కలలకు రెక్కలు వచ్చాయన్నారు. నాడు మనమే మనమే: ఒకప్పుడు ఇక్కడికి ఎర్రబస్సు కూడా రాదంటూ అవహేళన చేసి, ప్రజల ఆశలను తక్కువ చేసి మాట్లాడిన వారు నేడు ఇక్కడికి 'ఎయిర్‌బస్సు' రావడంతో అడ్రస్ లేకుండా పోయారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరును ఈ ఎయిర్‌పోర్టుకు పెట్టుకోవడం ద్వారా గుండె ఉప్పొంగుతోందని సీఎం అన్నారు. ఉత్తరాంధ్ర వాసి జీఎమ్మార్ ఈ ఎయిర్‌పోర్టు నిర్మించారని, విమానాశ్రయానికి తొలి అడుగు వేసిన అశోక్‌గజపతిరాజు, నిర్మాణం పూర్తిచేసే బాధ్యత తీసుకున్న రామ్మోహన్ ఇక్కడి వారే కావడం ఎంతో గర్వకారణమని అన్నారు. 'భోగాపురం ఎయిర్‌పోర్టుకు నాడులో 2019లో కొబ్బరికాయ కొట్టింది మనమే, నేడు గుమ్మడికాయ కొట్టింది మనమే' అని గుర్తు చేశారు.


## 3రోజుల గురుపౌర్ణమి ఉత్సవాల్లో రూ.7 కోట్ల విరాళాలు



**శిర్డీ:** శిర్డీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ నిర్వహించిన శ్రీ గురు పౌర్ణమి ఉత్సవాలకు ఈ ఏడాది కూడా దేశ, విదేశాల నుంచి సాయి భక్తుల నుంచి అఖండ స్పందన లభించింది. సాయిబాబాను తమ గురువుగా భావించే లక్షలాది భక్తులు సాయి పాదాలకు నమస్కరించి, గురుదక్షిణగా ఉదారంగా విరాళాలు సమర్పించారు. గురు పౌర్ణమి ఉత్సవాల కేవలం మూడు రోజుల్లోనే, సంస్థకు రూ. 7,81,13,000 విరాళాలు అందాయి. గత ఏడాది రికార్డును ఈ ఏడాది అధిగమించడంతో పాటు 1.5 కోట్ల రూపాయల పెరుగుదల నమోదైందని సంస్థాన్ ముఖ్య కార్య నిర్వహణాధికారి గోరక్ష గదిల్కర్ తెలిపారు.

## 144 కోట్ల ప్రజల ఆకాంక్షలను మోస్తున్న ఏకైక నాయకుడు ప్రధాని మోదీ:

### తనను దూషించినవారిని కూడా క్షమించే గుణం ప్రధాని మోదీది



**భోగాపురం:** ఈ నేల బానిసగా ఉండదు, ఈ జాతి ఎవరికీ తలవంచదు' అని బ్రిటిష్ సామ్రాజ్యానికి సవాల్ విసిరిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరా జు పేరును భోగాపురం విమానాశ్రయానికి పెట్టడం ఎంతో స్ఫూర్తిదాయకమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అల్లూరి స్ఫూర్తి నేటి నుంచి రెక్కల మీద ప్రపంచం నలుమూలలకూ చేరుకుంటుందన్నారు. ఈ విమానాశ్రయ ప్రారంభం ఏపీ అభివృద్ధి ప్రస్థానంలో ఒక నూతన అధ్యాయమని ఆయన అభివర్ణించారు. ఏ దేశమైనా కేవలం ప్రకటనలతో అభివృద్ధి చెందదని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించినప్పుడే అసలైన ప్రగతి సాధ్యమవుతుం దన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని మోదీ జాతికి అంకితం చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ మాట్లాడారు. చరిత్ర కూడా కేవలం మనం నిర్మించిన కట్టడాలను మాత్రమే గుర్తుంచుకోదని, ఆ కట్టడాల ద్వారా నిర్మితమైన భవిష్యత్తును బట్టి గుర్తుంచు కుంటుందని ఆయన విశ్లేషించారు. విశాఖలో లక్షల కోట్ల పెట్టుబడులతో వస్తున్న ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది వేస్తున్నాయని, ఇవి ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 లక్షల ఉపాధి అవకాశాలను సృష్టించి ఆర్థికాభివృద్ధికి అండగా నిలుస్తాయని పవన్ తెలిపారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా అవతరిస్తోందని, ఈ ఎయిర్‌పోర్టు ను జీఎంఆర్ సంస్థ నిర్మించడం మనందరికీ గర్వకారణమన్నారు. ఆయన స్ఫూర్తిని భావితరాలకు అందించే ఒక గొప్ప నిర్ణయమని కొనియాడారు.

## ఏ యాక్టర్ల ఫోన్లు ట్యాప్ కాలేదన్నారు

# ఫేక్ న్యూస్‌పై కేటీఆర్




సోషల్ మీడియా ద్వారా ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మీడియాలో, సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ వస్తే అవును తప్పకుండా (ఫ్యాక్ట్ చెక్) నిజాలను నిర్ధారించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నవతెలంగాణ దినపత్రిక 11వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సెమినార్‌లో 'రాజ్యాంగం--ప్రజాస్వామ్యం--పత్రికా స్వేచ్ఛ' అంశంపై కేటీఆర్ ప్రసంగించారు.

**ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..**

ప్రగతి భవన్‌లో కేసీఆర్ క్యాంప్ ఆఫీస్ పెడితే 150 బెడ్‌రూమ్‌లున్నాయని ప్రచారం చేశారు ..మరి ఇప్పుడక్కడ ఎవరుంటు న్నారు.. ఉన్నాయా 150 బెడ్‌రూమ్‌లు. అందులో బంగారు కప్‌బోర్డులున్నాయన్నారు. ఆ ఫేక్ న్యూస్ వ్యాపింపచేసింది ఎవరు.. రూ.84 వేల కోట్ల ఖర్చుయిన కాళేశ్వరం ప్రాజెక్టును రూ.లక్ష కోట్ల కుంభకోణమని ప్రచారం చేశారు. అది ఫేక్ న్యూస్ కాదా.. ఇవన్నీ కూడా ఖచ్చితంగా ప్రశ్నించాలన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఎవరో సినిమా యాక్టర్ల ఫోన్లు మీడియాను అడ్డం పెట్టుకుని ట్యాప్ చేశామని ప్రచారం చేశారు.. ఫోన్ ట్యాపింగ్‌లో నన్ను విచారణకు పిలిస్తే పోయాను. ఏ యాక్టర్ల ఫోన్లు ట్యాప్ అయ్యాయి.. చెప్పు స్వామి కొద్దిగా నంబర్లు ఇయ్యమని అడిగా. ఎవరివీ కాలేదు సార్ అన్నడు. మరి ఎవరివీ కాకపోతే మీడియాకు చెప్పొచ్చు కదా ఇదేంది సోది అంటే.. చెప్పాను సార్ అని ఆ ఏసీపీ అన్నారు. ఎవరికి చెప్పారంటే ఆ పత్రికకు మాత్రం చెప్పానన్నారు. ఈ సోషల్ మీడియా వచ్చిన తర్వాత మేం కూడా బాధితులమే.. అధికారంలో ఉన్న వాళ్లు మాత్రమే కాదని కేటీఆర్ పేర్కొన్నారు. నిజం గడప దాటేలోపే అబద్ధం అంగీ లాగేసుకుని ఊరంతా తిరిగి వచ్చేస్తుంది, ఇది వాస్తవం. అందరం బాధితులమే. ఇందులో కాదనడానికి ఏం లేదు. వాస్తవాలు వాస్తవాలే కదా.. జరుగనివి జరిగినట్టుగా ఉన్నవి లేనట్టుగా లేనివి ఉన్నట్టుగా చూపిస్తున్నారన్నారు.

## నిమ్జ్ భూసేకరణకు హైకోర్టు బ్రేక్ రేజింతల్‌లో

## భూసేకరణ నోటిఫికేషన్ ఉపసంహరణకు ఆదేశం



**జహీరాబాద్ :** సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం రేజింతల్ గ్రామంలో నిమ్జ్ ప్రాజెక్టు కోసం చేపట్టిన భూసేకరణ వ్యవహారంలో బాధిత రైతులకు తెలంగాణ హైకోర్టులో ఊంట లభించింది. గ్రామంలో భూసేకరణ కోసం జారీ చేసిన నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను హైకోర్టు ఆదేశించింది.

గత పదేళ్లుగా నిమ్జ్ ప్రాజెక్టు కోసం సారవంతమైన వ్యవసాయ భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవద్దంటూ రేజింతల్ రైతులు నిరసనలు చేపడుతున్నారు. భూసేకరణ వల్ల తమ జీవనాధారం దెబ్బతింటుందని, ఇది భూ సేకరణ, పునరావాసం, పునర్వ్యవస్థీకరణ హక్కు చట్టం-2013 స్ఫూర్తికి విరుద్ధమని మొదటి నుంచే వాదిస్తున్నారు. ఈ అంశంపై పలుమార్లు జిల్లా కలెక్టర్, ఆర్‌డీవో, తహసీల్దార్ తదితర అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా సమస్య పరిష్కారం కాలేదని రైతులు తెలిపారు. దీంతో వారు హైకోర్టును ఆశ్రయించగా, గతంలో భూసేకరణపై స్టే లభించింది.

అయితే, స్టే ఉన్నప్పటికీ కేసులు వేసిన రైతుల పేర్లను మినహాయించి, మిగిలిన 566.12 ఎకరాల భూముల సేకరణకు ఈ ఏడాది జనవరిలో నిమ్జ్ అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. దీనిపై మళ్లీ రైతులు హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలను, భూసేకరణ చట్టాన్ని ఉల్లంఘిస్తూ రాజకీయ ఒత్తిళ్లతో భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరిగాయని రైతులు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. వాదనలు విన్న హైకోర్టు, రేజింతల్ గ్రామానికి సంబంధించిన భూసేకరణ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు నిమ్జ్ అధికారులు కూడా సంబంధిత నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు వెల్లడించారు. హైకోర్టు నిర్ణయాన్ని స్వాగతించిన బాధిత రైతులు భారత రాజ్యాంగం, న్యాయవ్యవస్థపై తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. తమ హక్కుల పరిరక్షణ కోసం రాజ్యాంగబద్ధమైన మార్గంలోనే పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సారవంతమైన వ్యవసాయ భూములను పరిశ్రమల పేరుతో బలవంతంగా స్వాధీనం చేసుకోవద్దని ప్రభుత్వాన్ని కోరారు.

## నిస్వార్థ యోధుడిని కోల్పోయాం పెద్ది సుదర్శన్ రెడ్డి

## మృతిపై తెలంగాణ ప్రజా ప్రతినిధుల సంతాపం

**తెలంగాణ** అమెరికన్ తెలుగు అసోసియేషన్ 19వ మహాసభల్లో పాల్గొనేందుకు అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం బాల్టిమోర్ నగరానికి విచ్చేసిన తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం నిస్వార్థంగా పోరాడిన ఉద్యమకారుడు, ప్రజా నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

పార్టీలకు అతీతంగా ఒకే వేదికపై ఏకమై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమానికి పెద్ది సుదర్శన్ రెడ్డి అందించిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ చరిత్రలో పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని



కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఎన్నో త్యాగాలు చేసి, ఉద్యమానికి అంకితభావంతో పనిచేసిన నిబద్ధత కలిగిన నాయకుడిగా ఆయనను గుర్తు చేసుకున్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో నాతో కలిసి ఎన్నో పోరాటాలు చేసిన ఆత్మీయ సహచరుడిని కోల్పోవడం ఎంతో బాధాకరం. ఉద్యమం కోసం వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన అరుదైన వ్యక్తిత్వం సుదర్శన్ రెడ్డిది. ఆయన లేని లోటు తెలంగాణ సమాజానికి ఎప్పటికీ తీరనిది అని భావోద్వేగానికి లోనయ్యారు.

# మహదేవపురం డివిజన్‌లో రూ.2 కోట్ల 41 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్



**మంచితనం జర్నలిస్ట్ కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్, ఆగస్టు 01: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం సర్కిల్, మహదేవపురం డివిజన్‌లో రూ.2 కోట్ల 41లక్షల 50 వేల రూపాయల వ్యయంతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. స్థానిక కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరై పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహదేవపురం డివిజన్‌లోని షిరిడి హిల్స్‌కు రూ.60 లక్షలు, సాయిగ్రామ్‌కు రూ.22 లక్షలు, బాలయ్య నగర్‌కు రూ.47.50 లక్షలు, కమలమ్మ కాలనీకి రూ.20 లక్షలు మరియు రావి నారాయణరెడ్డి నగర్‌కు రూ.92 లక్షలతో మొత్తం రూ.2 కోట్ల41 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడం శుభపరిణామమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు కృషి ఫలితంగానే ఈ భారీ నిధులు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు. రోడ్ల సౌకర్యం లేక కాలనీవాసులు ఎన్నో సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో వరద నీరు కాలనీల్లో నిలిచిపోవడంతో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ రోడ్ల నిర్మాణంతో స్థానిక ప్రజల ఇబ్బందులు గణనీయంగా తగ్గనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మరో 50 కోట్ల నిధులకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అతి తొందరలో శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన ప్రకటించారు..అలాగే గత బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ప్రభుత్వ హయాంలో మహదేవపురం డివిజన్‌కు ఇంత పెద్ద మొత్తంలో అభివృద్ధి నిధులు కేటాయించలేదని, స్థానిక సమస్యలను పరిష్కరించడంలో అప్పటి ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు...

అదేవిధంగా సర్ కార్యక్రమాన్ని ఆగస్టు 10వ తారీఖు వరకు పొడిగించిన నేపథ్యంలో తమ వివరాలను సమర్పించని వారు బిఎల్ఓ లకు అందజేయాలని స్థానికులను సూచించారు..


రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంలో కృషి చేసిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గారికి కు వివిధ కాలనీలకు చెందిన వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ గారితో పాటు టిపిసిసి మాజీ కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, దుగ్యాల ప్రసాద్, షిరిడి హిల్స్ అధ్యక్ష కార్యదర్శులు రమేష్ గారు,సత్య గారు,సాయి గ్రామ్ కాలనీ కార్యదర్శులు చంద్రశేఖర్ గారు,బాలయ్య నగర్ గంగారాం,కమలమ్మ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు రమణ రెడ్డి గారు, ప్రసాద్, రావినారాయణ రెడ్డి నగర్ వాసులు వీరయ్య, అంజి ముదిరాజ్, యం సాగర్ , యాదవరావు, దంపనబోయిన, యశ్వంత్ రెడ్డి, శ్రీనివాస్, మరియు వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్-12లో

## 6,307 మంది చిన్నారుల రక్షణ

**హైదరాబాద్ :** బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణా నిర్మూలనకు తెలంగాణ పోలీసులు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-12లో రాష్ట్రవ్యాప్తంగా 6,307 మంది చిన్నారులను రక్షించారు. జూలై 1 నుంచి 31 వరకు నెల రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో పోలీసులు, మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మిక, వైద్య శాఖలు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, జిల్లా బాలల సంరక్షణ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేశాయని మహిళా భద్రత విభాగం డైరెక్టర్ చారు సిన్హా తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 124 సబ్‌డివిజన్ పోలీసు బృందాల్లో 620 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ముందస్తుగా ఎస్‌ఓపీలు, చట్టాలపై శిక్షణ ఇచ్చి, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, దేవాలయాలు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు, నిర్మాణ ప్రదేశాలు, టీ దుకాణాలు వంటి బాల కార్మికులు ఎక్కువగా కనిపించే ప్రాంతాలను గుర్తించి తనిఖీలు నిర్వహించారు. ఆపరేషన్‌లో రక్షించిన 6,307 మంది చిన్నారుల్లో 5,892 మంది బాలురు, 415 మంది బాలికలు ఉన్నారు. వీరిలో 3,447 మంది తెలంగాణకు చెందినవారు కాగా, 2,860 మంది ఇతర రాష్ట్రాలు, నేపాల్‌కు చెందినవారు. మొత్తం 5,041 మంది బాల కార్మికులు, ఒక బానిస కార్మికుడు, 647 మంది వీధి బాలలు, 43 మంది భిక్షాటన చేస్తున్న చిన్నారులు, 11 మంది ఇంటి నుంచి పారిపోయిన చిన్నారులు, డ్రాప్ అవుట్లు, బాల్య వివాహాలు, అక్రమ దత్తత వంటి ఇతర విభాగాల్లో 563 మంది చిన్నా



రులను గుర్తించి రక్షించారు.

**570 మందిని బాలల సంరక్షణ కేంద్రాలకు..**

ఈ ఆపరేషన్ సందర్భంగా 1,705 కేసులు నమోదు చేసి, 1,710 మందిని అరెస్టు చేశారు. ఈ కేసుల్లో 1,989 మంది చిన్నారులను రక్షించారు. కార్మిక శాఖ 1,381 తనిఖీ నివేదికలు జారీ చేయగా, కనీస వేతనాల చట్టం కింద రూ.37.95 లక్షల జరిమానాలు విధించింది. రక్షించిన చిన్నారుల్లో 5,737 మందిని కుటుంబాలకు అప్పగించగా, 570 మందిని బాలల సంరక్షణ కేంద్రాలకు తరలించారు. హోటళ్లు, ధాబాలు, వీధి వ్యాపారాలు, నిర్మాణ రంగం, కిరాణా దుకాణాలు, ఆటోమొబైల్ రంగం, మాంసం దుకాణాలు, ఇటుక బట్టీలు, వెల్డింగ్ వర్క్‌షాపులు, బేకరీలు, పాదరక్షల దుకాణాలు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ షాపులతో పాటు పాఠశాల మానేసిన చిన్నారులను కూడా గుర్తించి రక్షించినట్లు చారుసిన్హా తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణా, బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలనలో అన్ని శాఖల సమన్వయంతో తెలంగాణ మరోసారి దేశానికి ఆదర్శంగా నిలిచిందని మహిళా భద్రత విభాగం డైరెక్టర్ చారు సిన్హా పేర్కొన్నారు.

## అప్పుల బాధ తాళలేక

## కూరగాయల వ్యాపారి ఆత్మహత్య



**మల్లాపూర్:** నగరంలోని మల్లాపూర్ ప్రాంతంలో తీవ్ర విషాదకర సంఘటన చోటుచేసుకుంది. వ్యాపారంలో వచ్చిన నష్టాలు, రోజురోజుకూ పెరుగుతున్న అప్పుల భారం తట్టుకోలేక ఓ కూరగాయల వ్యాపారి తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. అప్పులు తీర్చే మార్గం కనిపించక తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో కిటికీ గ్రిల్‌కు చున్నీతో ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. సమాచారం అందుకున్న నాచారం పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటనా స్థలంలో ఆధారాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు. తన భర్త బాధ పడటం చూడలేకపోయిన భార్య.. ఆయనకు ఆర్థికంగా సాయం చేసేందుకు తీవ్రంగా యత్నించింది. డబ్బును సర్దుబాటు చేసుకుని ఇంటికి తిరిగి వచ్చేలోపు ఈ దారుణం జరిగిపోయింది. తన భర్త అప్పుల భారం తట్టుకోలేకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాడని నాచారం పోలీస్ స్టేషన్‌లో మృతుని భార్య ఫిర్యాదు చేసింది. చేతికి డబ్బులు అంది భర్త కష్టాలు తీరుతాయనుకున్నలోపే ఇలా ప్రాణాలు కోల్పోవడం స్థానికులను తీవ్రంగా కలచి వేసింది.

మంచితనం దినపత్రిక
TGTEL/25/A4111
MANCHITANAM JOURNALIST DAILY
ఆదివారం,
ఆగస్టు 02 2026
GENERAL NEWS

# ప్రియుడిపై మోజుతో భర్త హత్యకు ప్లాన్

## ఆ తర్వాత మనసు మార్చుకున్న వివాహిత ఏం చేసిందంటే





**చిత్తూరు జిల్లా** ఓ వివాహిత ప్రియుడిపై మోజుతో భర్త, పిల్లలను వదిలేసి వేరే కాపురం పెట్టింది.. అయితే సదరు మహిళ అంతటితో ఆగకుండా తనకు అడ్డుగా ఉన్న భర్తను చంపాలనుకొని స్కెచ్ వేసి.. ఆ తర్వాత మనసు మార్చుకొని పారిపోయి ప్రియుడిని పెళ్లి చేసుకుంది. ఈ ఘటన చిత్తూరు జిల్లా లో వెలుగు చూసింది. జిల్లాలోని గుడుపల్లి మండలం గుడికొత్తూరు గ్రామానికి చెందిన చిరంజీవికి శోభ(27) అనే మహిళతో 8 ఏళ్ల క్రితం వివాహం కాగా.. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. గుంటూరు జిల్లా కండ్రిగకు చెందిన బాలాజీ నాయక్(22) రాంగ్ కాల్ ద్వారా శోభకు పరిచయమయ్యాడు. బాలాజీ నాయక్, శోభ మధ్య మొదలైన స్నేహం కాస్తా ఇన్‌స్టాగ్రామ్‌లో చాట్ ద్వారా పెరిగి ప్రేమగా మారింది. తన ప్రేమ విషయం తెలిసి భర్త రోజూ కొడుతున్నాడని శోభ మొదట అతన్ని హత్య చేసి, ఆ తర్వాత ప్రియుడు బాలాజీ నాయక్‌ను పెళ్లి చేసుకుందామని ప్లాన్ వేసింది.అయితే ఆ తర్వాత మనసు మార్చుకున్న శోభ నెల రోజుల క్రితం పారిపోయి కుప్పంలోని ఓ గుడిలో బాలాజీ నాయక్‌ను పెళ్లి చేసుకుంది. తన భార్య శోభ కనిపించడం లేదని ఆమె భర్త చిరంజీవి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో భర్త చిరంజీవి తరపు బంధువులు శోభ మరో యువకుడితో కలిసి బెగ్గిలిపల్లిలో ఉంటున్నట్టు గుర్తించి వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. శోభ తనను పెళ్లి చేసుకోకుంటే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించిందని, ఆమె బలవంతంతో పెళ్లి చేసుకున్నానని ప్రియుడు బాలాజీ నాయక్ చెప్పడం.. మరోవైపుతన భర్త రోజూ అనుమానంతో వేధించి కొట్టే వాడని ఆ దెబ్బలు చూసి బాలాజీ నాయక్ తన భర్తను చంపు తానంటే వద్దని పారిపోయి వచ్చి పెళ్లి చేసుకున్నానని శోభ చెబుతోంది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# సౌత్ కోస్టల్ రైల్వే జీఎం మాథుర్‌ను

# కలిసిన ఎంపీ శివనాథ్



**విజయవాడ :** సౌత్ కోస్టల్ రైల్వే జీఎం మాథుర్‌ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)కలిశారు. జీఎం మాథుర్‌ను కలిసి పలు కీలక అంశాలపై చర్చించామని తెలిపారు. కొండపల్లి రైల్వేస్టేషన్‌ను కూడా అమృత్ భారత్ కింద అభివృద్ధి చేయాలని అడిగామని చెప్పారు. విజయవాడ చుట్టు పక్కల రైల్వే సమస్యల గురించి తెలిపామని అన్నారు. విజయవాడకు ట్రాఫిక్ సమస్య తీరేలా 8 ఆర్వోబీల ఏర్పాటు గురించి మాట్లాడామని తెలిపారు. ఎర్రకట్ట వంతెన పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాలకు అతి ముఖ్యమని చెప్పుకొచ్చారు.

గుణదల కూడా చాలా అవసరమని తెలిపామని ఎంపీ శివనాథ్ అన్నారు. విజయవాడ రైల్వేస్టేషన్ అభివృద్ధికి టెండర్లు వేసినా ఎవరూ రాలేదని చెప్పారు. కేంద్ర రైల్వే మంత్రిని ఎంపీలందరం కలిసి విజయవాడను అమృత్ భారత్ కింద అభివృద్ధి చేయాలని కోరుతామని అన్నారు. విజయవాడ - బెంగళూరు వయా గుత్తి రైల్వేలైన్ కావాలని కేంద్ర మంత్రిని తాము అడుగుతామని ఎంపీ శివనాథ్ పేర్కొన్నారు.

# ఉత్తరాంధ్రకు భోగాపురం ఎయిర్‌పోర్ట్

## సింహద్వారం కేంద్ర మంత్రి రామ్మోహన్




**విజయనగరం:** ప్రపంచం మొత్తం ఉత్తరాంధ్ర వైపు చూస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి రామ్మోహన్ మాట్లాడుతూ... యువతకు ఉద్యోగావకాశాలు పెరగబోతున్నాయన్నారు. ఉత్తరాంధ్రకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ సింహ ద్వారమని చెప్పుకొచ్చారు. ఏపీ అభివృద్ధికి కేంద్రంగా భోగాపురం మారనుందని తెలిపారు. ఎర్రబస్సు కూడా తిరగని ప్రాంతమని కొందరు హేళన చేశారని కేంద్ర మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కళ్లు తెరిచి చూడండి.. ఎయిర్‌బస్సు తిరిగే ప్రాంతమైంది' అని తెలిపారు. ఉత్తరాంధ్రలో ప్రతి ఇంటి పండుగ ఇది అని అన్నారు. మన్యం వీరుడు అల్లూరి పేరు ప్రపంచం మొత్తం మార్మోగుతోందని తెలిపారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా ప్రధాని మోదీది అని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కొనియాడారు.

# వైసీపీ మాజీ ఎమ్మెల్యే కోసం పోలీసుల గాలింపు


## ఆచూకీ చెప్పాలంటూ సోషల్ మీడియాలో ప్రచారం



**ఏలూరు:** గుంటూరు తూర్పు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు ముస్తఫా కోసం ఏలూరు జిల్లా నూజివీడు పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు ఆయన కుమారుడు బషీర్‌పై పలు క్రిమినల్ కేసులు నమోదు కావడంతో ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఈ క్రమంలో వారి వివరాలు తెలిస్తే చెప్పాలని కోరుతూ సోషల్ మీడియా వేదికగా ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. పొగాకు లోడుతో వెళుతున్న వాహనాన్ని బలవంతంగా తీసుకెళ్లడం, బాధితులను డబ్బు కోసం అపహరించడం, కులం పేరుతో దూషించడం వంటి ఆరోపణలపై మాజీ ఎమ్మెల్యే ముస్తఫా, ఆయన కుమారుడు బషీర్‌పై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అప్పటి నుంచి ముస్తఫా, బషీర్ పోలీసులకు కనిపించకుండా తిరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. అదే సమయంలో వారి ఆచూకీ తెలిసిన వారు వెంటనే సమాచారం అందించాలని కోరుతూ నూజివీడు పోలీసులు సోషల్ మీడియాలో ప్రకటన విడుదల చేశారు.ముస్తఫా, బషీర్ వివరాలు తెలిసిన వారు 9154876161, 9154876238 నంబర్లకు సమాచారం అందించి దర్యాప్తునకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు హామీ ఇచ్చారు. కాగా, ఈ వ్యవహారం ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# ఏపీలో మరో రెండు కోవిడ్ కేసులు

# ఇప్పటి వరకూ ఎన్నంటే



**విశాఖపట్నం జిల్లా** తాజాగా శనివారం రోజున మరో రెండు కరోనా కేసులు నమోదయ్యాయి. విజయనగరం, విశాఖపట్నం జిల్లా ల్లో ఒక్కో కొవిడ్ కొత్త పాజిటివ్ కేసును గుర్తించినట్లు ఏపీ వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. శనివారం రోజున మొత్తం 9 అనుమానిత నమూనాలను పరీక్షించగా, రెండు పాజిటివ్‌గా తేలినట్లు ఏపీ వైద్యారోగ్యశాఖ శనివారం ప్రకటనలో తెలిపింది. శనివారం ఒకరు కోలుకుని డిశ్చార్జ్ అయినట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఏపీలో 28 యాక్టివ్ కేసులు ఉన్నట్లు తెలిపింది. మరోవైపు జూన్ 24వ తేదీ నుంచి శనివారం వరకూ రాష్ట్రంలో 61 కొవిడ్ కేసులు నమోదయ్యాయి. వీరిలో 29 మంది బాధితులు కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. 28 మంది చికిత్స, ఐసోలేషన్‌లలో ఉన్నారు. జూన్ 24 నుంచి ఇప్పటి వరకూ కొవిడ్ కారణంగా ఏపీలో నలుగురు చనిపోయారు.

నిర్ణయం సరికాదు, అవి పిచ్చిమాటలు.. చిరంజీవి ఆ ఒక్క పని చేసుంటే సీఎం అయ్యేవారు: తమ్మారెడ్డి భరద్వాజ

కర్ణాటకలో 7 వేల మంది విద్యార్థులకు ఎయిడ్స్ వ్యవహారంలో బిగ్ ట్విస్ట్.. ప్రభుత్వం కీలక ప్రకటన'రీల్స్‌లోనే క్షమిస్తారా, కేసులు ఎత్తేస్తారా ప్రధాని మోదీ వీడియోపైఅభిజీత్ దిప్కే ప్రశ్నభోగాపురం ఎయిర్‌పోర్ట్ క్రెడిట్ చంద్రబాబు, జగన్‌ది కాదట.. మొత్తం క్రెడిట్ ఆయనదే: ఏబీ వెంకటేశ్వరరావుమరోవైపు కొవిడ్ యాక్టివ్ కేసుల విషయానికి వస్తే విశాఖపట్నంలో అత్యధికంగా 9 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఆ తర్వాతి స్థానంలో తూర్పుగోదావరి జిల్లా ఉంది. ఇక్కడ ఐదు కొవిడ్ యాక్టివ్ కేసులు ఉన్నాయి. గుంటూరు జిల్లాలో నాలుగు, ఎన్టీఆర్, విజయనగరం జిల్లాలలో రెండు యాక్టివ్ కేసులు ఉన్నాయి. అల్లూరి, కాకినాడ, పార్వతీపురం మన్యం, నెల్లూరు జిల్లాలలో ఒక్కో కేసు ఉన్నట్లు ఏపీ వైద్యారోగ్యశాఖ తెలిపింది. తిరుపతి, కడప, కృష్ణా జిల్లాల్లో కొవిడ్ యాక్టివ్ కేసులు లేవని ఏపీ వైద్యారోగ్యశాఖ స్పష్టం చేసింది.

మరోవైపు వైఎస్సార్ కడప జిల్లాలో తొలిసారిగా కొవిడ్ కేసులు వెలుగుచూశాయి. ఇప్పటి వరకూ ఏపీలోని 15 జిల్లాలకు కరోనా వైరస్ విస్తరించింది. కడప జిల్లాలో నమోదైన కొవిడ్ కేసులలో ఒమిక్రాన్ ఆర్ఎఫ్.5 వేరియంట్ ఉన్నట్లుగా పుణె ల్యాబ్ పరీక్షల్లో తేలింది. ఈ నేపథ్యంలో ఈ వేరియంట్ ఆందోళన అవసరం లేదని వైద్యులు చెప్తున్నారు. శిశువులు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. రద్దీగా ఉండే ప్రాంతాలలో మాస్కులు ధరించాలని సూచిస్తున్నారు. అలాగే చేతులను తరచూ శుభ్రం చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# నచ్చిన వీడియో షేర్ చేస్తే తప్పా

## సీఐడీ కేసుపై అంబటి రాంబాబు



మంగళగిరి సీఐడీ కార్యాలయంలో తనపై నమోదైన కేసు గురించి మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు స్పందించారు. తన మీద సీఐడీ కేసు నమోదైనట్లు తెలియదన్న అంబటి రాంబాబు.. ఎన్ని కేసులు పెట్టినా తాను భయపడనని స్పష్టం చేశారు. తనకు నచ్చిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తానన్న అంబటి రాంబాబు.. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గురించి తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన వీడియో అసభ్యకరం కాదన్నారు. అది కేవలం పొలిటికల్ కార్టూన్ అని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. తన ఇంటి మీద దాడి జరిగినప్పుడు.. బాధితుడైన తననే పోలీసులు అరెస్ట్ చేశారని.. దీని వెనుక పెమ్మసాని చంద్రశేఖర్ కుట్ర ఉందని అంబటి రాంబాబు ఆరోపించారు.పెమ్మసాని చంద్రశేఖర్ తన ఇంటిపై దాడి చేయించారని.. పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లిన తర్వాత తనను హింసించమని పోలీసులకు ఫోన్ చేసి చెప్పారని అంబటి రాంబాబు ఆరోపించారు. చట్టానికి వ్యతిరేకంగా పనిచేసినవారు ఎవరైనా, అది కేంద్రమంత్రి అయినా సరే.. విచారణ జరపాలని తాను కోరినట్లు అంబటి రాంబాబు తెలిపారు. అయితే తన ఫిర్యాదుపై విచారణ జరపలేదని.. అందుకే పోరాడుతున్నట్లు స్పష్టం చేశారు. మరోవైపు వైసీపీ అధినేత వైఎస్ జగన్, తనను ట్రోల్ చేస్తూ కొంత మంది సోషల్ మీడియాలో వీడియోలు, పోస్టులు పెడుతున్నారని.. వారిపై ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని అంబటి రాంబాబు ప్రశ్నించారు.తమపై ఏఐ వీడియోలు రిలీజ్ చేసే వారిపై కేసులు పెట్టారా అని అంబటి రాంబాబు నిలదీశారు. పెమ్మసానిపై పెట్టిన వీడియో, కార్టూన్‌కు తనదే బాధ్యతన్న అంబటి రాంబాబు.. కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు.మరోవైపు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కించపరిచేలా సోషల్ మీడియాలో ఏఐతో రూపొందించిన వీడియోను పోస్ట్ చేశారనే ఆరోపణలపై అంబటి రాంబాబుపై సీఐడీ కేసు నమోదైంది. పెమ్మసాని చేతులకు సంకెళ్లు వేసినట్లు ఉండే వీడియోను అంబటి రాంబాబు పోస్టు చేశారు. ఈ నేపథ్యంలో టీడీపీ నేత మద్దిరాల మ్యానీ ఈ విషయంపై డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే మంగళగిరి సీఐడీ పోలీసులు అంబటిపై కేసు నమోదు చేశారు. అయితే ఇలాంటి కేసులకు తాను భయపడే రకం కాదని అంబటి రాంబాబు చెప్తున్నారు.

# ఉద్యోగం చేసుకుంటూ బీటెక్ ఎంటెక్ ఎంబీఏ ఎంసీఏ

## చదవొచ్చు వివరాలు రెగ్యులర్ కోర్సులాగే




**ఆంధ్రప్రదేశ్:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది.. యువత ఉద్యోగం చేస్తూ బీటెక్, ఎంటెక్ వంటి కోర్సులు చదువుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. ఈ మేరకు రాష్ట్రంలో ఏఐసీటీఈ (అఖిల భారత సాంకేతిక విద్యామండలి) గుర్తింపు పొందిన కాలేజీల్లో వర్కింగ్ ప్రొఫెషనల్స్ చదువుకోవచ్చు. ఉద్యోగం చేసుకుంటూనే బీఈ, బీటెక్, ఎం టెక్, ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాలకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విద్యా సంవత్సరం నుంచే వర్కింగ్ ప్రొఫెషనల్స్ చదువుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు. వీటిని రెగ్యులర్ కోర్సులుగానే (ఏఐసీటీఈ నిబంధనల ప్రకారం) పరిగణిస్తారు. వర్కింగ్ ప్రొఫెషనల్స్ ఉద్యోగుల పనివేళలకు అనుగుణంగా తరగతులు నిర్వహిస్తారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేసే ఉద్యోగులు విద్యార్హతలను పెంచుకునేందుకు ఈ అవకాశం కల్పించారు.ప్రభుత్వం, ప్రభుత్వరంగ సంస్థలు, ప్రైవేట్ సంస్థల్లో కనీసం ఏడాది రెగ్యులర్ సర్వీసు పూర్తిచేసుకున్న ఉద్యోగులు ఈ కోర్సుల్లో చేరొచ్చు. అది కూడా విద్యా సంస్థ పరిధిలో 50 కిలోమీటర్ల దూరంలో పని చేస్తుండాలి. సెకండియర్‌లో లేటర్ ఎంట్రీ పద్ధతిలో అడ్మిషన్ పొందొచ్చు. డిగ్రీ (యూజీ)కి కనీసం మూడేళ్లు అవసరం. ఒక్కో కాలేజీలో మూడు కోర్సులకు అనుమతి ఉంటుంది. యూజీ కోర్సుల్లో 30 నుంచి 60 సీట్లు, పీజీ కోర్సుల్లో 15 నుంచి 30 వరకు సీట్లకు అనుమతిస్తారు. కనీసం మూడోవంతు ప్రవేశాలు తప్పనిసరిగా ఉంటేనే కోర్సు నిర్వహిస్తారు. ఈ సీట్లలో కేంద్ర ప్రభుత్వ, కేంద్ర సంస్థల ఉద్యోగులకు సంబంధించి మరో వెసులుబాటు కల్పించారు. ప్రతి కాలేజీలో వారి కోసం ప్రత్యేకంగా ఒక సీటు కేటాయిస్తారు. ఒకవేళ అక్కడ అర్హులు లేకపోతే ఈ సీటునుజనరల్ కేటగిరీ కింద అడ్మిషన్ తీసుకుంటారు. వర్కింగ్ ప్రొఫెషనల్స్ చదివే ఈ కోర్సులకు మేనేజ్‌మెంట్ కోటా సీట్లు ఉండవు. ఈ కోర్సుల్లో సిలబస్, పరీక్షలు రెగ్యులర్ విద్యార్థులలాగే ఉంటుంది. ఫీజులు ఉన్నత విద్య ఫీజుల నియంత్రణ, పర్యవేక్షణ కమిటీ నిర్ణయం మేరకు ఉంటాయి. ఈ కోర్సుల్లో చేరేవారు కన్వీనర్ ఫీజు చెల్లించాల్సి (ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వర్తించదు) ఉంటుంది.

# ఏపీలో కొత్తగా 150 కి.మీ రైల్వే లైన్

## అడవిలో ప్రకృతి అందాల మధ్య రైలు ప్రయాణం




**కాకినాడ:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సహకారంతో రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్‌లపై దృష్టిసారి ంచింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతం మీదుగా రైల్వే లైన్ కోసం ప్రయత్నాలు ప్రారం భించింది. ఈ కొత్త రైల్వే లైన్‌ను కాకినాడ జిల్లా సామర్లకోట నుంచి పోలవరం జిల్లా చింతూరుకు నిర్మించాలని కేంద్రానికి ప్రతి పాదించారు. 150 కి.మీ ఈ కొత్త లైన్‌ను కాకినాడ జిల్లా సామర్లకోట నుంచి మొదలై జగ్గంపేట.. పోలవరం జిల్లా రంపచోడవరం, మారేడుమిల్లి మీదుగా ఉండేలా ప్రతిపాదనలు చేశారు. ఈ కొత్త లైన్ చెన్నై-హౌరా రైల్వే లైన్‌లో సామర్లకోట దగ్గర మొదలై చింతూరు దగ్గర ముగిసేలా ప్లాన్ చేశారు. ఈ ప్రతిపాదనల్ని రైల్వే బోర్డు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది

కేంద్రం ఇప్పటికే రూ.6వేల కోట్లతో 300 కిలోమీటర్ల పొడవున ఒడిశా నుంచి మల్కన్‌గిరి మీదుగా తెలంగాణలో భద్రాచలం, పాండురంగాపురం వరకు కొత్త రైల్వే ప్రాజెక్ట్‌కు మంజూరు చేసింది. ఈ రైల్వే లైన్ కూడా పోలవరం జిల్లా చింతూరు మీదుగా తెలంగాణకు వెళుతుంది. తాజాగా ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన సామర్లకోట టు చింతూరు కొత్త లైన్‌ను.. ఒడిశా నుంచి చింతూరు మీదుగా తెలంగాణలోని భద్రాచలం వెళ్లే లైన్‌నకు అనుసంధానం చేయాలని ఏపీ ప్రభుత్వ కోరుతోంది. ఏజెన్సీ ప్రాంతం మీదుగా రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే ప్రజలు పర్యాటక ప్రాంతాలకు సులువుగా వెళ్లొచ్చంటున్నారు. అలాగే కాకినాడ పోర్ట్‌కు సరకు రవాణాకు ఈజీగా ఉంటుందని చెబుతున్నారు. ఏపీ ప్రభుత్వం ఈ అంశాలను రైల్వేశాఖ దృష్టికి తీసుకెళ్లారు.ఏజెన్సీ రైల్వే లైన్‌తో పాటుగా చిత్తూరు నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కుప్పం వరకు కొత్త రైల్వే లైన్ ఫైనల్ లొకేషన్ సర్వే (ఎఫ్ఎల్ఎస్)కు గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. పలమనేరు, వెంకటగిరికోట మీదుగా ఈ కొత్త రైల్వే లైన్ 135 కిలోమీటర్ల ఉంటుంది. చిత్తూరు నుంచి కుప్పం వెళ్లాలంటే 160 కి.మీ (కాట్పాడి, జోలార్‌పేట మీదుగా) ప్రయాణించాల్సి వస్తోంది. కొత్తగా ప్రతిపాదించిన రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే దాదాపు 25 కిలోమీటర్ల వరకు తగ్గుతుందంటున్నారు. చంద్రబాబు రిక్వెస్ట్‌తో రైల్వేశాఖ నుంచి అనుమతి వచ్చింది.

ఆదివారం,
ఆగస్టు 02 2026
TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక



# పంజాబ్ కాంగ్రెస్‌లో ముదిరిన విభేదాలు

## చన్నీ నినాదాలతో అధ్యక్షుడి ప్రసంగానికి అంతరాయం



**చండీగఢ్:** పంజాబ్ కాంగ్రెస్‌లో నెలకొన్న విభేదాలు మరోసారి బయటపడ్డాయి. ఆ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడి ప్రసంగానికి పార్టీ నేతలు అంతరాయం కలిగించారు. 'చరణ్‌జిత్ సింగ్ చన్నీ జిందాబాద్, చన్నీని తిరిగి తీసుకురండి, పంజాబ్‌ను కాపాడండి' అంటూ నినాదాలు చేశారు. పంజాబ్ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ భూపేష్ బఘేల్ పర్యటనలో భాగంగా పాటియాలాలో శనివారం పార్టీ సమావేశం జరిగింది. రాబోయే ఎన్నికలకు సంబంధించి పార్టీ సంస్థాగత వ్యూహం, కార్యాచరణ ప్రణాళికపై చర్చించేందుకు పార్టీ నేతలు సమావేశమయ్యారు.కాగా, ఈ సందర్భంగా నాటకీయ పరిణామాలు జరిగాయి. పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అమరీందర్ సింగ్ రాజా వారింగ్ ప్రసంగిస్తుండగా గందరగోళం చెలరేగింది. ఆయన మాట్లాడటం ప్రారంభించగానే, మాజీ ముఖ్యమంత్రి చంరణ్‌జిత్ సింగ్ చన్నీ మద్దతుదారులు గందరగోళం సృష్టించారు.

'చరణ్‌జిత్ సింగ్ చన్నీ జిందాబాద్, చన్నీని తిరిగి తీసుకురండి, పంజాబ్‌ను కాపాడండి' అంటూ పదేపదే నినా దాలు చేశారు. దీంతో వారింగ్ ప్రసంగానికి అంతరాయం కలిగింది. అలాగే పంజాబ్ కాంగ్రెస్‌లో నెలకొన్న వర్గపోరు, విభేదాలను మరోసారి బహిర్గతం చేసింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# అద్దె ఇంటిని ఖాళీ చేయించేందుకు యత్నం

## మహిళపై కాల్పులు జరిపిన న్యాయవాది



**చండీగఢ్:** కోర్టు ఉత్తర్వుల మేరకు అద్దె ఇంటిని ఖాళీ చేయించేందుకు పోలీసులతో కలిసి యజమానురాలు ప్రయత్నించింది. అయితే కిరాయికి ఉంటున్న న్యాయవాది ఆమెపై కాల్పులు జరిపాడు. ఈ నేపథ్యంలో పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. కేంద్రపాలిత ప్రాంతమైన చండీగఢ్‌లో ఈ సంఘటన జరిగింది. సెక్టార్ 42లోని ఒక ఇంటిని కోర్టు ఆదేశాల మేరకు ఖాళీ చేయించేందుకు పోలీసులు, అధికారులు శనివారం అక్కడకు చేరుకున్నారు.కాగా, ఆ ఇంట్లో అద్దెకు ఉంటున్న న్యాయవాది జేపీఎస్ చాధా డోర్ తీయలేదు. పైగా ఇంటి లోపల నుంచి లైసెన్స్ ఉన్న డబుల్ బ్యారెల్ షాట్‌గన్‌తో కాల్పులు జరిపాడు. ఇంటి యజమానురాలైన మంజిందర్ కౌర్ నోటిలోకి బుల్లెట్ దూసుకెళ్లింది. ఆమె తీవ్రంగా గాయపడటంతో పీజీఐఎంఈఆర్‌కు తరలించారు. ఆ మహిళ పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు.

మరోవైపు ఇంటి యజమానురాలిపై కాల్పులు జరిపిన న్యాయవాది జేపీఎస్ చాధాను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఫోరెన్సిక్ నిపుణులు నేర స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించినట్లు వివరించారు. ఆ మహిళ ఆరోగ్య పరిస్థితి ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది

## ముర్ము ఆమోదం బిల్లులోని కీలక అంశాలివే



దేశంలో పేపర్ లీకేజీలను అరికట్టేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ అమెండ్‌మెంట్ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ఆమోదించారు. దీంతో ఇకపై ఈ బిల్లు చట్టంగా అమలులోకి రానుంది. 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) అమెండ్‌మెంట్ బిల్, 2026' పేరుతో రూపొందిన ఈ బిల్లును ఈ వారంలోనే పార్లమెంట్ ఆమోదించింది. అటు లోక్‌సభలో చర్చ అనంతరం ఆమోదం పొందగా, మరుసటి రోజు రాజ్యసభలో కూడా ఆమోదం లభించింది. దీంతో వెంటనే ఈ బిల్లు ఆమోదం కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వద్దకు పంపింది ప్రభుత్వం.

ఇటీవల నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా సీజేపీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన ఆందోళన గురించి తెలిసిందే. ఈ ఉద్యమం నేపథ్యంలో కేంద్రం పేపర్ లీకేజీలను అరికట్టేలా కొత్త బిల్లును తీసుకొచ్చింది. ఇదే అంశంలో 2024లో తెచ్చిన బిల్లుకు సవరణలు తెస్తూ కొత్త బిల్లును ప్రవేశపెట్టింది. ఈ బిల్లును కాంగ్రెస్ సహా అనేక ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి. ఈ బిల్లు ద్వారా పూర్తిస్థాయిలో పేపర్ లీకేజీలను అరికట్టలేమని ప్ర తిపక్షాలు వ్యాఖ్యానించాయి. అయితే, పేపర్ లీకేజీలను అడ్డుకునేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందువల్లే కొత్త బిల్లును రూపొందించామని కేంద్రం సమర్థించుకుంది. కొత్త బిల్లు ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడితే కఠిన శిక్షలు, జరిమానాలు విధిస్తారు. ఈ బిల్లులోని ప్రధానాంశాలివి.

పేపర్ లీకేజీ కేసులను విచారించేందుకు ప్రతి రాష్ట్రంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తారు. 90 రోజుల్లోనే విచారణ పూర్తి చేసి, శిక్షలు విధించేలా ఈ కోర్టులు నిరంతరం పని చేస్తాయి. పాత బిల్లు ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడితే వ్యక్తిగతంగా రూ.10 లక్షల వరకు జరిమానా విధించేవారు.కొత్త బిల్లు ప్రకారం రూ.50 లక్షల వరకు జరిమానా విధిస్తారు. ఒకవేళ సంస్థలు, వ్యవస్థీకృతంగా నేరానికి పాల్పడితే రూ. 10 కోట్ల వరకు జరిమానా విధిస్తారు. అలాగే, గతంలో గరిష్టంగా మూడేళ్ల నుంచి ఐదేళ్ల వరకు శిక్ష విధించేవారు. ఇప్పుడు ఐదు నుంచి పదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. ఇంతకుముందు కేంద్ర దర్యాప్తు సంస్థలు పేపర్ లీకేజీ కేసులపై విచారణ జరిపేది. కానీ, ఇకపై స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీంలు ఈ కేసుల్ని విచారిస్తాయి. గతంలో పేపర్ లీకేజీ కేసుల విచారణకు కాల పరిమితి అంటూ లేదు. కొత్త బిల్లు ప్రకారం ఈ కేసుల విచారణను రెండు నెలల్లో పూర్తి చేయాలి.

# బెంగాల్ సీఎంపై దాడికి కుట్ర

## జైషే ఉగ్రవాది ప్రియురాలు అరెస్ట్



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారిపై దాడి కోసం కుట్ర పన్నారనే ఆరోపణలపై అనుమానిత జైష్ ఉగ్రవాది ప్రియురాలిని స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. రాజకీయ నాయకులు, ప్రముఖులను లక్ష్యంగా చేసుకునే హనీట్రాప్ నెట్‌వర్క్‌లో ఆమె భాగమని అనుమానిస్తున్నారు. బెంగాల్ సీఎం సువేందు అధికారిపై దాడికి జైష్-ఎ-మొహమ్మద్ కార్యకర్త హమీమ్ మండల్ ప్రణాళిక రచిస్తున్నట్లు బెంగాల్ పోలీసుల దర్యాప్తులో తెలిసింది. దీంతో పూర్బ బర్ధమాన్‌లో అతడ్ని అరెస్ట్ చేశారు.

కాగా, హమీమ్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్న అతడి ప్రియురాలు అర్పితా సర్కార్ ఈ నెట్‌వర్క్‌లో భాగమని పోలీసులు అనుమానించారు. సీఎం సువేందు అధికారిపై దాడి కోసం రాజకీయ నాయకులు, ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని హనీట్రాప్ చేసే ఎత్తుగడలు ఆమె వేస్తున్నట్లు హమీమ్ విచారణ వివరాలు, సాంకేతిక ఆధారాల ద్వారా తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో జార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్‌లో అర్పితను బెంగాల్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఫోరెన్సిక్ పరీక్ష కోసం ఆమె మొబైల్ ఫోన్, ఇతర డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెట్‌వర్క్‌లోని ఇతర వ్యక్తులను గుర్తించేందుకు అర్పిత కాల్స్ రికార్డులు, ఆర్థిక లావాదేవీలను కూడా విశ్లేషిస్తున్నారు.

మరోవైపు ఈ నెట్‌వర్క్ ఎంత వరకు విస్తరించింది, ఇతర రాష్ట్రాల్లో కూడా వీరి కార్యకలాపాలు కొనసాగుతున్నాయా అన్న దానిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ నేపథ్యంలో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశమున్నదని వెల్లడించారు.

# జూలైలో రూ 2 లక్షల కోట్లు దాటిన

## జీఎస్టీ కలెక్షన్లు 15 4 శాతం పెరుగుదల



జూలై నెలకు సంబంధించిన గూడ్స్ అండ్స్ సర్వీస్ ట్యాక్స్ (జీఎస్టీ) వసూళ్ల వివరాలు వెల్లడించింది కేంద్రం. జూలైలో రూ.2.11 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్లు కేంద్రం ప్రకటించింది. ఇందులో సెంట్రల్ జీఎస్టీ (సీజీఎస్టీ) వసూళ్లు రూ.39,835 కోట్లు, స్టేట్ జీఎస్టీ (ఎస్‌జీఎస్టీ) వసూళ్లు రూ.47,881 కోట్లు కాగా ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ (ఐజీఎస్టీ) వసూళ్లు రూ.1.23 లక్షలుగా ఉన్నాయి. ఏడాది ప్రాతిపదికన చూస్తే గతేడాది ఇదే నెలకు సంబంధించి జీఎస్టీ వసూళ్లలో 15.4 శాతం పెరుగుదల ఉంది. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.2 లక్షల కోట్ల జీఎస్టీ వసూలు కావడం ఇది రెండోసారి.చివరగా గత ఏప్రిల్‌లో జీఎస్టీ వసూళ్లు రూ.2.43 లక్షల కోట్లు వచ్చాయి. ఈ వివరాల్ని కేంద్ర ఆర్థిక శాఖ శనివారం, ఆగష్టు 1న విడుదల చేసింది. జూలై నెలకు సంబంధించి రీఫండ్‌లు కూడా 13.1 శాతం పెరిగి, రూ.29,968 కోట్లకు చేరాయి. విదేశీ దిగుమతుల ద్వారా జీఎస్టీ రెవెన్యూ 28.8 శాతం పెరిగింది. వరుసగా జీఎస్టీ వసూళ్లు పెరుగుతుండటం దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి సంకేతం అని నిపుణులు అంటున్నారు. జీఎస్టీ వసూళ్లలో హరియాణా అత్యధిక వృద్ధి సాధించింది. అదే సమయంలో గుజరాత్ రెండో స్థానంలో, తెలంగాణ కూడా భారీ వృద్ధి (19 శాతం) నమోదు చేసింది. మరో వైపు ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లపై ఆర్బీఐ అక్టోబర్ 1 నుంచి కొత్త రూల్స్ అమలు చేయనున్నట్లు చెప్పింది.దీనిప్రకారం.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (కమర్షియల్ బ్యాంక్స్-ఇంటరెస్ట్ రేట్ ఆన్ డిపాజిట్స్) సెకండ్ అమెండ్‌మెంట్ డైరెక్షన్స్, 2026 ప్రకారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏదైనా ఒక రోజున కస్టమర్లు డిపాజిట్ చేసే మొత్తాలకు, ఒక అమౌంట్‌కు అన్ని బ్రాంచులలో ఒకే వడ్డీ రేటు చెల్లించాలని ఆదేశించింది.

బల్క్ డిపాజిట్లతోపాటు అన్ని రకాల డిపాజిట్లపై వేర్వేరు బ్రాంచుల్లో అయి నా సరే ఒక అమౌంట్‌కు, ఒకే రకమైన వడ్డీ చెల్లించాలని, ఈ విషయంలో వివక్ష ఉండ కూడదని కూడా ఆర్బీఐ ఆదేశించింది.

# ఆహారం లేదు నీళ్లు లేవు స్పెయిన్ నుంచి

## మొరాకో తిరిగి వెళ్లిపోతున్న వలసదారులు




మొరాకో నుంచి స్పెయిన్‌లోకి అక్రమంగా చొరబడ్డ వలసదారులు గంటల వ్యవధిలోనే సొంత దేశానికి తిరుగుముఖం పట్టారు. గురువారం స్పెయిన్‌లోకి అడుగుపెట్టిన 60,000 మందిలో దాదాపు 45,000 మందికిపైగా శుక్రవారం మొరాకో వెళ్లిపోయినట్లు అంచనా. మొరాకో నుంచి సముద్ర మార్గం ద్వారా స్పెయిన్ ఆధీనంలో ఉన్న సెయూటాకు గురువారం ఒక్కసారిగా వేలాది మంది వలసదారులు పోటెత్తారు. చిన్న చిన్న పడవల్లో, ఈదుకుంటూ స్పెయిన్ చేరుకున్నారు. దాదాపు 60,000 మందికిపైగా ఒక్క రోజే అక్రమంగా వచ్చి ఉంటారని అంచనా. సముద్ర తీరం నుంచి, సరిహద్దు భాగం నుంచి పర్వత ప్రాంతమైన సరిహద్దులోకి వేలాదిమంది వస్తున్న దృశ్యాలు ప్రపంచవ్యాప్తంగా సంచలనంగా మారాయి.

సముద్రంలో ఈదుకుంటూ వస్తుండగా 57 మంది మొరాకో వాసులు మరణించి ఉంటారని అంచనా. అయితే, తమ దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వలసదారుల్ని స్పెయిన్ అడ్డుకుంది. సరిహద్దులో స్పెయిన్ భద్రతా బలగాలు వీరిని అడ్డుకున్నాయి. వలసదారులపై వాటర్ కెనాన్లు, టియర్ గ్యాస్‌తోపాటు కాల్పులు కూడా జరిపారు. ఈ క్రమంలో పలువురికి గాయాలు కాగా.. కొందరు తొక్కిసలాట కారణంగా మరణించినట్లు తెలుస్తోంది. భద్రతా బలగాలు అడ్డుకోవడంతో వేలాదిమంది వలసదారులు తిరిగి మొరాకో వెళ్లిపోయారు. ఈ క్రమంలో చాలా మంది సముద్రంలో మునిగి చనిపో యినట్లు తెలుస్తోంది. సెయుటా నగరం ఎం ట్రన్స్ వద్దే వీరిలో చాలా మందిని భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. సరిహద్దులో భారీ గా సైనిక వాహనాల్ని కూడా స్పెయిన్ ప్రభు త్వం మోహరించింది. వలసదారుల్ని అడ్డుకో వడానికి అన్ని చర్యలు తీసుకుంటోంది. సరి హద్దుకు కొద్ది దూరం నుంచి ఆ ప్రాంతాల్ని పర్యవేక్షిస్తోంది. భద్రతా బలగాల్ని తప్పిం చుకుని కొందరు వలసదారులు దేశం లోప లికి ప్రవేశించారు.అయితే, వారికి అక్కడ ఆశ్రయం, ఆహారం, నీరు కూడా లభిం చలేదు. తాను ఐదు గంటలు ఈదుకుంటూ స్పెయిన్ వచ్చానని, కానీ, తనపై అక్కడి సైన్యం దారుణంగా దాడి చేసిందని ఒక వల సదారుడు తెలిపాడు. కొందరు గురువారం రాత్రంతా వీధుల్లోనే ఉన్నారు. అక్కడి సైన్యం, భద్రతా దళాల్ని చూసి భయపడిపోయారు. దీంతో వచ్చిన వాళ్లు వచ్చినట్లే గంటల వ్యవది, లోనే తిరిగి మొరాకోకు వెళ్లిపోయారు. 60, 000 మందిలో దాదాపు 45,000 మంది వలసదారులు శుక్రవారం తిరిగి వెళ్లిపో యారు. ఈ వలసదారులు.. సెయూటా నగర జనాభాలో 70 శాతం వరకు ఉన్నారు. ఈ స్థాయిలో వలసదారులు రావడంతో స్థానికులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చాలా మంది యువకులు వీధుల్లో హంగామా చేస్తూ కనిపించారు. దీంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అయితే, ప్రభుత్వం వీరిని అడ్డుకుని తిరిగి వారి దేశానికి పంపిస్తోంది.

# పర్వాతారోహకుడు నిర్మల్ పుర్జా మృతి పీవోకేలోని


## బ్రాడ్ పీక్ పర్వతం వద్ద హిమపాతం వల్లే




నేపాల్‌కు చెందిన ప్రముఖ పర్వతారోహకుడు నిర్మల్ నిమ్స్‌దాయ్ పుర్జా (43) మరణించాడు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ పరిధి కారాకోరం రేంజ్‌లోని, బ్రాడ్ పీక్ వద్ద హిమపాతం కారణంగా అతడు మరణించినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. నిర్మల్ పుర్జాతోపాటు మరో తొమ్మిది మంది కలిసి బ్రాడ్ పీక్ పర్వతారోహణకు బయల్దేరారు. మొత్తం 10 సభ్యులున్న ఈ బృందానికి పుర్జానే నాయకత్వం వహిస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం పర్వతంపై హిమపాతం సంభవించింది.మంచు పర్వతం కూలిపోవడం, మంచు కూరుకుపోవడం వల్ల వీళ్లు అందులో చిక్కుకుపోయారు. దీంతో గురువారం నుంచి వీరి నుంచి ఎలాంటి కమ్యూనికేషన్ లేదు. దీంతో వారు ఏమయ్యారు అనే సందేహాలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో వారిని రక్షించే సహాయక చర్యలు కొనసాగాయి. పాకిస్తాన్‌కు చెందిన అల్పైన్ క్లబ్ ఆధ్వర్యంలో, హెలికాప్టర్ ద్వారా సహాయక చర్యల్ని చేపట్టారు. ఈ నేపథ్యంలో పుర్జా ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. అలాగే, మిగతా వారిలో కూడా మరో ఐదుగురు మరణించినట్లు అధికారులు ధృవీకరించారు. వారి మృతదేహాల్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. పది మంది బృందంలో ఆరుగురు నేపాల్‌కు చెందిన వారు. మిగిలిన వారిలో పాకిస్తాన్, ఒమన్, యూఎస్, చైనా నుంచి ఒక్కొక్కరు ఉన్నారు.పాకిస్తాన్‌కు చెందిన సోహైల్ సాఖి కూడా ఈ బృందంలో ఉన్నారు. నిర్మల్ పుర్జా ప్రపంచంలోని అత్యంత విజయవంతమైన పర్వతారోహకుల్లో ఒకరు. ఆయన గతంలో బ్రిటిష్ స్పెషల్ ఫోర్స్‌లో కూడా పని చేశారు. 2019లో ప్రపంచంలోనే అత్యంత ఎత్తు.. అంటే 8,000 మీటర్లకంటే ఎక్కువ ఎత్తున్న 14 పర్వతాల్ని ఆరు నెలల కాల వ్యవధిలోనే అధిరోహించారు. ఇదో అరుదైన రికార్డ్. ఆయనపై నెట్‌ఫ్లిక్స్ ఒక డాక్యుమెంటరీ కూడా రూపొందించింది. 2012లోనే ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించాడు.

# కీవ్‌పై మిస్సైళ్లు, డ్రోన్లతో దాడి ౯ మంది

## మృతి 22 మందికి గాయాలు



**కీవ్:** రష్యా మళ్లీ విరుచుకుపడింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసింది. శనివారం ఉదయం ఆ అటాక్ జరిగింది. ఆ దాడిలో 9 మంది మృతిచెందగా, 22 మంది గాయపడినట్లు తెలుస్తోంది. సోలోమియానస్కీ జిల్లాలో ఉన్న 5 అంతస్తుల రెసిడెన్షియల్ బిల్డింగ్ దెబ్బతిన్నది. ఆ బిల్డింగ్‌లో ఉన్న 35 మంది తరలించారు. డర్నిస్టికి జిల్లాలో జరిగిన దాడి వల్ల ఏడు మంది మృతి చెందగా, మరో 14 మంది గాయప డ్డారు. అటాక్ వల్ల ఇండ్లు కూలి మం టలు వ్యాపించాయి. ఆ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. కీవ్ సమీపంలో ఉన్న మిలిటరీ పారిశ్రామిక కేంద్రాలు, లాజిస్టిక్ హబ్‌లను టార్గెట్ చేసినట్లు రష్యా పేర్కొన్నది. డజన్ల సంఖ్యలో క్షిపణులను వదిలినట్లు రష్యా చెప్పింది. శుక్రవారం రాత్రి హై ప్రిసిషన్ గ్రౌండ్, సీ లాంచ్డ్ వెపన్స్, లాంగ్ రేంజ్ డ్రోన్లతో అటాక్ జరిగినట్లు రష్యా మిలిటరీ శాఖ పేర్కొన్నది. మిస్సైళ్లు, డ్రోన్లు, రేడార్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ ఎక్విప్మెంట్ ఉన్న ప్రొడక్షన్, స్టోరేజీ కేంద్రాలను రష్యా చెప్పింది.

# లివర్‌లో కొవ్వు ఎక్కువైతే ముఖం చర్మంపై కనిపించే లక్షణాలు ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయొద్దంటున్న డాక్టర్

ఫ్యాటీ లివర్ రెండు రకాలు. ఒకప్పుడు మద్యం తాగేవారిలో ఇది ఎక్కువగా కనిపించేది. దీనిని ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అంటారు. అయితే, ఇప్పుడు మద్యం తాగని వారిలో కూడా ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. ఈ పరిస్థితిని నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అంటారు. ఫ్యాటీ లివర్ అంటే కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం. ఈ పరిస్థితిని నిర్లక్ష్యం చేయకూడదు. ప్రతి నలుగురిలో ఒకరు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ రోజుల్లో ఫ్యాటీ లివర్ సమస్య వేగంగా పెరుగుతోంది. మారుతున్న లైఫ్‌స్టైల్, సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల ఈ సమస్య బారిన పడుతున్నారు. మనకు ఏదైనా వ్యాధి లేదా సమస్య వచ్చినప్పుడు, మన శరీరం దాని లక్షణాల్ని చూపించడం ప్రారంభిస్తుంది. అయితే, ఫ్యాటీ లివర్ (కాలేయంలో కొవ్వు చేరడం) అనే సమస్యను తరచుగా "సైలెంట్ డిసీజ్" (లక్షణాలు బయటకు కనిపించని వ్యాధి) అని పిలుస్తారు. ఎందుకంటే ప్రారంభ దశల్లో చాలామందిలో ఎలాంటి స్పష్టమైన లక్షణాలు కనిపించవు.

అయితే, కాలేయ పనితీరు క్షీణించినా లేదా ఫ్యాటీ లివర్ వాపు, తీవ్రమైన కాలేయ దెబ్బ తినడానికి దారితీసినా కొన్ని మార్పులు ముఖం, చర్మంపై స్పష్టంగా కనిపించడం ప్రారంభిస్తాయి. ఫ్యాటీ లివర్ ఉన్నప్పుడు ముఖం, చర్మంపై ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో డాక్టర్ వినయ్ కుమార్ బి.ఆర్. (కన్సల్టెంట్ - హెపటాలజీ, ఫోర్టిస్ హాస్పిటల్, బన్నేర్‌ఘట్ట రోడ్, బెంగళూరు)వివరించారు. ఆ పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.



ఎప్పుడూ ఒళ్లు నొప్పులా, మీ బాడీలో ఏం జరుగుతుందో తెలుసా డాక్టర్‌ని ఎప్పుడు కలవాలంటే

**ముఖంపై కనిపించే లక్షణాలు**

**ముఖంలో మార్పులు, వాపు:** ముఖం బాగా అలసిపోయినట్లుగా లేదా ఉబ్బినట్లుగా కనిపించడం ఇందులో ఒక సాధారణ మార్పు. ముఖ్యంగా కళ్ల చుట్టూ వాపు రావచ్చు. శరీరంలో ద్రవాల అసమతుల్యత, నిద్రలేమి, శరీరంలో వాపు లేదా ఇతర మెటబాలిక్ సమస్యల వల్ల ఇది జరుగుతుంది.

**చర్మంకాంతిహీనంగా మారడం:** కొంతమందిలో చర్మం జీవం లేకుండా, గ్లో కోల్పోయినట్లు మారుతుంది. కాలేయ వ్యాధి వల్ల జీవక్రియల్లో లోపాలు, పోషకాహార లోపాలు ఏర్పడటమే దీనికి కారణం.

**ముదిరిన కాలేయ సమస్యల్లో లక్షణాలు:** వ్యాధి తీవ్రమైనప్పుడు చర్మం, కళ్ళు పసుపు రంగులోకి మారతాయి. దీనినే కామెర్లు అంటారు. శరీరంలో 'బిలిరుబిన్' అనే పదార్థం ఎక్కువగా చేరిపోవడం వల్ల ఇది జరుగుతుంది.

**ఇతర చర్మ లక్షణాలు**

కళ్ల కింద నల్లటి వలయాలు, ముఖంపై నల్లటి మచ్చలు చర్మం పొడిబారడం, దురదముఖంపై సన్నటి రక్తనాళాలు పైకి కనిపించడం వంటివి కూడా కొందరిలో చూడవచ్చు.

ఇన్సులిన్ నిరోధకత ఫ్యాటీ లివర్ ఉన్నవారిలో ఊబకాయం, ఇన్సులిన్ రెసిస్టెన్స్ సాధారణంగా కనిపిస్తాయి. దీనివల్ల మెడ, ముఖం చుట్టూ చర్మం నల్లగా మారే అవకాశం ఉంది.

ముఖ్యమైన గమనిక

కేవలం ముఖంలో వచ్చే మార్పుల ఆధారంగానే ఫ్యాటీ లివర్ ఉందో లేదో నిర్ధారించలేం. ఎందుకంటే ఈ లక్షణాలు ఇతర ఆరోగ్య సమస్యల వల్ల కూడా రావచ్చు. తీవ్రమైన అలసట, కడుపులో అసౌకర్యం, బరువు పెరగడం లేదా 'లివర్ ఫంక్షన్ టెస్ట్' (రాఖీ) రిపోర్టుల్లో తేడాలు వచ్చినప్పుడు మాత్రమే ఫ్యాటీ లివర్ ఉందేమోనని అనుమానించాలి. ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, బరువు నియంత్రణ, ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్‌లు చేయించుకోవడం ద్వారా ఈ సమస్య తీవ్రం కాకుండా అడ్డుకోవచ్చు.

**నిర్లక్ష్యం చేయకూడని ఇతర లక్షణాలు**

పొత్తికడుపు కుడి వైపు ఎగువ భాగంలో తేలికపాటి నొప్పి లేదా బరువుగా ఉన్నట్లు అనిపించడం.

రోజంతా విపరీతమైన నీరసం, శక్తి లేకపోవడం. ఆకలి మందగించడం, వికారం. మానసిక గందరగోళంసులభంగా గాయాలు కావడంముదురు రంగు మూత్రం, పాలిపోయిన మలం

# చికెన్ డోనట్స్



**కావలసిన పదార్థాలు** బోన్‌లెస్ చికెన్ : 500 గ్రా., ఉల్లిగడ్డ : ఒకటి, పచ్చిమిర్చి: నాలుగు, కారం: ఒక టీస్పూన్, గరం మసాలా, చాట్ మసాలా: అర టీస్పూన్ చొప్పున, పసుపు : పావు టీస్పూన్, అల్లం వెల్లుల్లి పేస్ట్ : ఒక టీస్పూన్, వేయించిన జీలకర్ర పొడి: అర టీస్పూన్, బ్రెడ్ క్రంబ్స్: అర కప్పు, పాలు: పావు కప్పు, గుడ్లు: రెండు, ఫ్రెష్ క్రీమ్: పావు కప్పు, చీజ్: అర కప్పు, ఉడికించిన ఆలూ: రెండు, కొత్తిమీర, పుదీనా తురుము: కొద్దిగా, బ్రెడ్ స్లైసులు: రెండు, నిమ్మరసం: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం**

చికెన్, ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి ముక్కలు, కారం, గరం మసాలా, చాట్ మసాలా, పసుపు, అల్లం వెల్లుల్లి పేస్ట్, జీలకర్ర పొడి, క్రీమ్, బ్రెడ్ స్లైస్‌లు మిక్సీ జార్‌లో వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. దీంట్లో ఉడికించి మెదిపిన ఆలుగడ్డ, తురిమిన చీజ్, కొత్తిమీర, పుదీనా తురుము, నిమ్మరసం, ఉప్పు వేసి కలపాలి. స్టవ్ మీద కడాయి పెట్టి వేయించడానికి సరి పడా నూనెపోసి వేడి చెయ్యాలి.

ఒక గిన్నెలో గుడ్లు, పాలు, కొద్దిగా ఉప్పు వేసి కలపాలి. మి శ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని అరచేత్తో ఒత్తి డోనట్స్‌లా చేసి పాల మిశ్రమంలో వేసి తర్వా త బ్రెడ్ క్రంబ్స్‌లో దొర్లించాలి. వీటిని వేడి నూనెలో వేసి దోరగా వేయిసేత చాలు. నోరూరించే చికెన్ డోనట్స్ సిద్ధం.

## ఒత్తిడి తీవ్రంగా ఉన్నవారు ఈ సూచనలు పాటిస్తే మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు



నేటి వేగవంతమైన జీవనశైలిలో వ్యక్తిగత, వృత్తిపరమైన బాధ్యతల మధ్య సమతుల్యత పాటించడం చాలామందికి సవాలుగా మారింది. ఈ ఒత్తిడి (స్ట్రెస్) రోజువారీ జీవితంపై మాత్రమే కాకుండా శారీరక, మానసిక ఆరోగ్యంపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. స్ట్రెస్‌ను నిర్లక్ష్యం చేస్తే రక్తపోటు, గుండె జబ్బులు, ఊబకాయం, మధుమేహం, డిప్రెషన్ వంటి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అయితే క్రమం తప్పకుండా సైక్లింగ్ చేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఒత్తిడిని గణనీయంగా తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. సైక్లింగ్ ఒక అద్భుతమైన ఎరోబిక్ వ్యాయామం. ఇది బరువు తగ్గడంలోనే కాకుండా ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. క్రమం తప్పకుండా సైక్లింగ్ చేయడం వల్ల మెదడులో సెరొటోనిన్, డోప మైన్, ఫెనైల్‌ఎథైలమైన్ వంటి సంతోషాన్ని కలిగించే రసాయనాల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో మనసు ప్రశాంతంగా ఉండటం తోపాటు డిప్రెషన్ ప్రమాదం కూడా తగ్గు తుంది.

**సైక్లింగ్..**

మోకాళ్ల నొప్పి లేదా కీళ్ల సమస్యలు ఉన్నవారికి స్టాటిక్ సైక్లింగ్ మంచి ప్రత్యామ్నాయంగా నిపుణులు సూచిస్తున్నారు. ఇది కీళ్లపై ఎక్కువ ఒత్తిడి లేకుండా శారీరక వ్యాయామం చేసే అవకాశాన్ని కల్పిస్తుంది. మధుమేహంతో బాధపడేవారు సైక్లింగ్ చేసే సమయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. శరీరంలో నీటి శాతం తగ్గకుండా తగినంత నీరు తాగాలి. ఒక గంటకు పైగా సైక్లింగ్ చేసే వారు తేలికపాటి కార్బొహైడ్రేట్లు కలిగిన అల్పాహారాన్ని వెంట తీసుకెళ్లడం మంచిది. ముఖ్యంగా టైప్ 1 మధుమేహం ఉన్నవారు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. సైక్లింగ్ గుండె, ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరచడంతోపాటు రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే తుంటి, మోకాళ్లపై తక్కువ ఒత్తిడి పడేలా కాళ్ల కండరాలను చురుకుగా ఉంచి శరీరానికి ఉల్లాసాన్ని అందిస్తుంది. దీని వల్ల హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదం కూడా తగ్గే అవకాశం ఉంటుంది. ఒత్తిడి, ఆందోళనలను తగ్గించడంలో జీవనశైలి, ఆహారం కూడా కీలక పాత్ర పోషిస్తాయి. సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత నిద్రపోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా ఈ సమస్యలను చాలావరకు నియంత్రించవచ్చు.

**పప్పు ధాన్యాలు..**

పప్పుధాన్యాల్లో విటమిన్ బి పుష్కలంగా ఉంటుంది. ఇది అలసటను తగ్గించి శరీరానికి శక్తిని అందించడంతోపాటు అప్పటికే ఉన్న ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుంది. అరటిపండులో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది ఒత్తిడిని ఎదుర్కొనే పోషకంగా పనిచేయడంతోపాటు స్ట్రెస్ కారణంగా కణాల్లో ఏర్పడే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. పెరుగులో ఉండే కాల్షియం ఒత్తిడిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా ఇందులోని మంచి బ్యాక్టీరియా మానసిక ప్రశాంతతకు తోడ్పడి ఆందోళన, డిప్రెషన్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. భోజనంతోపాటు లేదా స్మూతీల రూపంలో పెరుగు తీసుకోవచ్చు. కొబ్బరిలో ఉండే మీడియం చైన్ ఫ్యాట్స్ మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి ప్రతికూల ఆలోచనలను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే కొబ్బరి వాసన కూడా మానసిక ప్రశాంతతను కలిగించి గుండె స్పందన వేగాన్ని తగ్గించడంలో ఉపయోగపడుతుంది.

ఉదయం అల్పాహారంగా ఓట్స్‌తో పాటు తాజా పండ్లు, కొద్దిగా తేనె కలిపి తీసుకుంటే రోజంతా ఉత్సాహంగా ఉండేం దుకు సహాయపడతాయి. ఓట్స్ సెరొటోనిన్ ఉత్పత్తిని పెంచడంలో తోడ్పడటంతో మాన సిక స్థితి మెరుగుపడి మూడ్ స్వింగ్స్ తగ్గే అవకాశం ఉంటుంది.

# జీవితం మారొచ్చు మనుషులు మారొచ్చు కానీ నిజమైన స్నేహం ఎప్పటికీ మారదు

స్నేహం అనేది జీవితంలో లభించే అత్యంత విలువైన బంధాలలో ఒకటి. ఇది నమ్మకం, అవగాహన, దయ, మధురమైన జ్ఞాపకాల పునాదిపై నిర్మితమవుతుంది. సంస్కృతులు, తరాలు, సరిహద్దుల్ని దాటి వ్యక్తులను అనుసంధానించే శక్తి స్నేహానికి ఉంది. ఒక నిజమైన తోడు మన జీవితంలోని ప్రతి సవాలును తేలికగా, ప్రతి వేడుకను మరింత ఉత్సాహంగా మారుస్తుందని ఇది మనకు గుర్తు చేస్తుంది. ప్రతి ఏడాది వచ్చే 'ఫ్రెండ్‌షిప్ డే' (స్నేహితుల దినోత్సవం), మన కష్టసుఖాల్లో మనతో పాటు నిలిచిన వ్యక్తులకు కృతజ్ఞతలు తెలుపుకోవడానికి ఒక మంచి అవకాశాన్ని ఇస్తుంది. ఐక్యరాజ్యసమితి జూలై 30వ తేదీన 'ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఫ్రెండ్‌షిప్'ను నిర్వహించగా, భారత్ సహా పలు దేశాలు ఆగస్ట్ ఫస్ట్ సండేని స్నేహితుల దినోత్సవంగా జరుపుకుంటాయి. ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కట్టడం, బహుమతులు పంచుకోవడం, మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలుపుకోవడానికి ఇది ఒక ప్రత్యేకమైన వేడుకగా మారింది. మీ చిన్ననాటి స్నేహితుడైనా, కాలేజీ రూమ్‌మేట్ అయినా, ఆఫీస్ సహోద్యోగి అయినా లేదా ఈ మధ్యే పరిచయమైన వ్యక్తి అయినా.. వారు అందించే మద్దతుకు కృతజ్ఞతలు చెప్పడానికి ఫ్రెండ్‌షిప్ డే సరైన సమయం. హ్యాపీ




ఫ్రెండ్‌షిప్ డే! నీ దయ, ఎల్లప్పుడూ ఉండే తోడుతో నా జీవితాన్ని అందంగా మార్చినందుకు ధన్యవాదాలు. నిజమైన స్నేహితుడు లభించడం జీవితంలో అతిపెద్ద మంచి విషయం. నీకు ఈ రోజు, ఎల్లప్పుడూ అంతులేని సంతోషం కలగాలని కోరుకుం టున్నాను. మనం నిర్మించుకున్న జ్ఞాపకాలకు, రాబోయే స్వీట్ మెమోరీస్‌కి శభాష్! హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డే!నీలాంటి స్నేహితులు సాధారణ క్షణాల్ని కూడా మరచిపోలేని జ్ఞాపకాలుగా మారుస్తారు. ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలు మిత్రమాదూరం మనల్ని విడదీయొచ్చు, కానీ స్నేహం మన హృదయాల్ని ఎల్లప్పుడూ కలిపి ఉంచుతుంది. ఎల్లప్పుడూ నన్ను నమ్మినందుకు ధన్యవాదాలు. అత్యంత అద్భుతమైన నా స్నేహితుడికి ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలు!

నీ జీవితం చిరునవ్వులు, ప్రేమ, జీవితాంతం ఉండే స్నేహాలతో నిండాలని కోరుకుం టున్నాను. హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డే!తమ ఉనికితోనే జీవితాన్ని అందంగా మార్చే స్నేహితులందరికీ శుభాకాంక్షలు!ఒకరితో ఎంతకాలంగా పరిచయం ఉందనేది స్నేహం కాదు.. కష్టకాలంలో నీ పక్కన ఎవరు నిలబడ్డారనేదే అసలైన స్నేహం.నా ముఖంలో ఎల్లప్పుడూ చిరునవ్వు చిందించే నా ప్రత్యేక మిత్రుడికి హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డే!ఎంచుకునే కుటుంబం. ఎల్లప్పుడూ తోడుంటున్నందుకు ధన్యవాదాలు.

ప్రతి స్నేహం ఒక అందమైన కథను రాస్తుంది. నా కథలో భాగమైనందుకు ధన్యవాదాలు. జీవితం మనల్ని ఎక్కడికి తీసుకెళ్లినా, నా హృదయంలో నీకు ఎప్పుడూ ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది. హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డే! మన బోలెడన్ని నవ్వులకు, అంతులేని జ్ఞాపకాలకు ఇవే నా శుభాకాంక్షలు. స్నేహితులు ప్రతి ప్రయాణాన్ని అర్థవంతంగా మారుస్తారు. నీకు ఎల్లప్పుడూ సంతోషం కలగాలని కోరుకుంటున్నాను. నా జీవితాంతం ఉండే మిత్రమా..

నీ ప్రేమ, నమ్మకం, నిరంతర ప్రోత్సాహానికి ధన్యవాదాలు. కాలం గడిచేకొద్దీ మన అనుబంధం మరింత బలోపేతం కావా లని కోరుకుంటున్నాను.

## ఊబకాయం సమస్య ఉన్నవారు ఎలాంటి ఆహారం తీసుకోవాలి ఏం చేస్తే ఆరోగ్యంగా ఉంటారు

ఊబకాయం (ఒబెసిటీ) ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న ఆరోగ్య సమస్యల్లో ఒకటి. శరీరంలో అధిక కొవ్వు పేరుకుపోవడం వల్ల మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు, హార్మోన్ల అసమతుల్యత వంటి అనేక అనారోగ్య సమస్యల ప్రమాదం పెరుగుతుంది. ముఖ్యంగా యువతలో ఊబకాయం కేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. అయితే ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా ఈ సమస్యను సమర్థవంతంగా నియంత్రించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. సమతుల్య ఆహారం తీసుకోవడం ఊబకాయం నియంత్రణలో అత్యంత కీలకం. రోజువారీ ఆహారంలో కార్బొహైడ్రేట్లు, ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు సరైన మోతాదులో ఉండాలి. అలాగే పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, తక్కువ కొవ్వు ఉన్న పాల ఉత్పత్తులు, డ్రైఫ్రూట్స్‌ను ఆహారంలో చేర్చడం వల్ల శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి.

**ఆహారం తీసుకునే సమయం..**

ఆహారం తీసుకునే సమయం కూడా బరువు



నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. ఉదయం అల్పాహారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మానకూడదు. రాత్రంతా ఉపవాసం తర్వాత శరీరానికి శక్తిని అందించేందుకు పోషకాలు అధికంగా ఉండే అల్పాహారం తీసుకోవడం వల్ల రోజంతా ఆకలి నియంత్రణలో ఉంటుంది. తేనె, డ్రైఫ్రూట్స్‌తో కూడిన పాలు, తృణధాన్యాలు లేదా ఇతర ఆరోగ్యకరమైన అల్పాహారం మంచి ఎంపిక. చిరుతిండి పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. అయితే ఆరోగ్యకరమైన స్నాక్స్‌ను ఎంచుకోవాలి. పండ్లు, సోయా గింజలు, ఓట్స్ బార్‌లు వంటి ఆహారాలను తీసుకోవడం వల్ల జీవక్రియ చురుకుగా ఉండి శక్తి స్థాయిలు మెరుగుపడతాయి. వ్యాయామానికి ముందు, తర్వాత తీసుకునే ఆహారం కూడా ముఖ్యమే. వ్యాయామానికి ముందు పండ్లు, గుడ్లు లేదా డ్రైఫ్రూట్స్ వంటి శక్తినిచ్చే ఆహారాన్ని తీసుకోవాలి.

## ఇంట్లో దోమల కాయిల్ వాడుతున్నారా ఈ ఆరోగ్య సమస్యలు రావచ్చు

వర్షాలు మొదలయ్యాక దోమల సంఖ్య పెరగడం సాధారణం. దోమల బెడద నుంచి తప్పించుకోవడానికి చాలా మంది ఇళ్లలో మస్కిటో కాయిల్స్, రిపెల్లెంట్లు ఉపయోగిస్తుంటారు. అయితే దోమలను తరిమే ఈ ఉత్పత్తుల నుంచి వెలువడే పొగ మన ఆరోగ్యానికి హాని కలిగించే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**కాయిల్ పొగ ఊపిరితిత్తులకు హానికరం**

చాలామంది రాత్రి సమయంలో గది తలుపులు, కిటికీలు మూసి దోమల కాయిల్ వెలిగిస్తారు. ఇలా చేయడం వల్ల గదిలో పొగ ఎక్కువగా పేరుకుపోతుంది. కాయిల్ నుంచి విడుదలయ్యే రసాయనాలు గాలిలో కలిసిపోయి శ్వాస ద్వారా శరీరంలోకి చేరుతాయి. దీంతో దగ్గు, గొంతులో చికాకు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీలో అసౌకర్యం వంటి సమస్యలు రావచ్చు. ముఖ్యంగా ఆస్తమా, అలర్జీ సమస్యలు ఉన్నవారిలో ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం ఉంటుంది.

**మెదడు ఆరోగ్యంపై కూడా ప్రభావం ఉండొచ్చు**

దోమల కాయిల్ పొగకు ఎక్కువ సమయం గురికావడం వల్ల కొందరిలో తలనొప్పి, తల




తిరగడం, ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు కనిపించవచ్చని నిపుణులు చెబుతున్నారు. పొగలోని కొన్ని రసాయనాలు దీర్ఘకాలంలో ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

**చిన్నపిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలి**

ఇంట్లో చిన్నారులు ఉన్నప్పుడు దోమల కాయిల్స్ వాడటంలో అప్రమత్తంగా ఉండాలి. పిల్లల ఊపిరితిత్తులు ఇంకా పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల పొగ ప్రభావం ఎక్కువగా ఉండవచ్చు. దీంతో శ్వాస సమస్యలు, కళ్లలో మంట, అలర్జీలు, చికాకు, దగ్గు వంటి సమస్యలు రావచ్చు. పిల్లలు నిద్రించే గదుల్లో దోమల ఉండటం మంచిది.

# తగ్గిన పసిడి ధరలు ప్రస్తుతం మీ నగరంలో ఎలా ఉన్నాయంటే

బంగారం ధరలు శనివారం కాస్త తగ్గుదలను నమోదు చేశాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,44,220గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాములకు రూ.380 మేర తగ్గింది ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,32,200గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాములకు రూ.350 మేర తగ్గింది




# అత్యవసర తక్షణ వైద్య సరఫరాల కోసం నిలువుగా ఎగిరే ఈ-విమానాలు

**ముంబై:** దేశంలో అత్యవసర, తక్షణ వైద్య సరఫరాల కోసం రన్‌వే అవసరం లేకుండా నిలువుగా ఎగిరే, దిగే ఎలక్ట్రిక్ విమానాల (ఈవీటీఓఎల్)ను వినియోగించే దిశగా ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇందుకు సాధ్యాసాధ్యాలపై ఉమ్మడిగా అధ్యయనం చేసేందుకు జపాన్‌కు చెందిన ఈవీటీఓఎల్‌ల అభివృద్ధి, తయారీ సంస్థ స్కైడ్రైవ్‌తో పాటు సుజుకీ మోటార్ కార్పొరేషన్‌తో ఎయిరిండియా అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా స్కైడ్రైవ్ ఈవీటీఓఎల్ సాంకేతికతను, ఎయిరిండియా విమానాల నిర్వహణ నైపుణ్యాన్ని, సుజుకీ మార్కెట్ అనుభవాన్ని ఉపయోగించుకొని ఎమర్జెన్సీ మెడికల్ లాజిస్టిక్స్ సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేయనున్నాయి. దేశంలోని ప్రధాన నగరాలతో పాటు చిన్న నగరాల రోడ్లు కూడా అత్యంత రద్దీగా మారుతున్న నేపథ్యంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని వైద్యం కోసం దూర ప్రాంతాలకు తరలించడం లేదా కీలక ఔషధాల చేరవేత అత్యంత సవాలుగా మారింది. ఈవీటీఓఎల్‌ల వినియోగం ఈ సవాలును అధిగమించేందుకు దోహదపడనుంది



# నకిలీ నోట్లపై జర జాగ్రత్త ఆర్‌బీఐ



**ముంబై:** నకిలీ నోట్ల చలామణిపై అత్యంత అప్రమత్తంగా ఉండాలని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ).. బ్యాంకులను కోరింది. అంతర్జాతీయ సరిహద్దులకు చేరువలోని జిల్లాల్లో ఉన్న బ్యాంకు శాఖలు నకిలీ నోట్లను గుర్తించేందుకు తప్పనిసరిగా నోట్ల ధ్రువీకరణ, సార్టింగ్ మెషిన్లను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించింది. ఖాతాదారులు సమర్పించే కరెన్సీ నోట్లు అసలువా లేక నకిలీవా అనే విషయాన్ని తప్పనిసరిగా ఈ మెషిన్ల ద్వారా నిర్ధారించుకున్న తర్వాతే తీసుకోవాలని స్పష్టం చేసింది. ఒకవేళ ఖాతాదారుడు ఇచ్చిన నోటు నకిలీదని తేలితే ఆ నోటును ఖాతాదారుడికి తిరిగి ఇవ్వడం లేదా స్వాధీనం చేసుకోవడం చేయాలని స్పష్టం చేసింది. నకిలీ నోట్ల విషయంలో కొన్ని బ్యాంకులు నిర్లక్ష్యంగా ఉన్నట్టు వార్తలు రావడంతో ఆర్‌బీఐ ఈ ఆదేశాలు జారీ చేసింది. దీనికి తోడు నగదు లావాదేవీలు జరిపే సిబ్బంది అందరికీ ఈ ఏడాది అక్టోబరులోగా అసలు నోట్లు, నకిలీ నోట్లను గుర్తించే నైపుణ్యాలపై పూర్తి శిక్షణ ఇవ్వాలని ఆదేశించింది. నకిలీ నోట్ల గుర్తింపు, రిపోర్టింగ్, పర్యవేక్షణకు సంబంధించి కూడా బ్యాంకులు సమగ్ర విధానం అనుసరించాలని కోరింది.


# 'బీమా'లోకి పతంజలి ఆయుర్వేద్

**న్యూఢిల్లీ:** బాబా రాందేవ్ నేతృత్వంలోని పతంజలి ఆయుర్వేద్.. తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తోంది. కొత్తగా జనరల్ ఇన్సూరెన్స్ రంగంలోకి ప్రవేశిస్తోంది. ఇందుకోసం మాగ్మా జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఈక్విటీలో 73.6 శాతం వాటాను కొనుగోలు చేసింది. బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి ఐఆర్‌డీఏఐ ఈ కొనుగోలుకు ఆమోదం కూడా తెలిపింది. మాగ్మా జనరల్ ఇన్సూరెన్స్ ఈక్విటీలో మరో 24.5 శాతం వాటాను రజనీగంధ పాన్ మసాలా తయారీ కంపెనీ డీఎస్ గ్రూప్ కొనుగోలు చేసింది. అదర్ పూనావాలాతో పాటు ఇతర ఇన్వెస్టర్ల నుంచి పతంజలి ఆయుర్వేద్, డీఎస్ గ్రూప్ ఈ వాటాలను కొనుగోలు చేసినట్టు సమాచారం. మొత్తం మీద యోగా గురువు బాబా రాందేవ్ బీమా రంగంలోకి అడుగు పెట్టడం ద్వారా ఇతరతున్నారు.




# కో-లొకేషన్ కేసులో సెబీకి ఎన్ఎస్ఈ రూ.1,500 కోట్ల చెల్లింపు

ముంబై: చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కో-లొకేషన్ కేసులను పరిష్కరించుకునేందుకు క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ) రూ.1,491.21 కోట్లు చెల్లించనుంది. క్యాపిటల్ మార్కెట్ చరిత్రలో ఇప్పటివరకిదే అతిపెద్ద సెటిల్‌మెంట్. కేసుల పరిష్కారం కోసం సవరించిన ఆఫర్‌ను అంగీకరిస్తున్నట్లు సెబీ జూలై 30న తమకు సమాచారం అందించిందని ఎన్ఎస్ఈ తెలిపింది. దీంతో ఎన్ఎస్ఈ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) సాఫీగా పూర్తయ్యేందుకు వీలు కలగనుంది. ఐపీఓ ద్వారా రూ.30,000 కోట్ల సమీకరణ కోసం ఎన్ఎస్ఈ ఇప్పటికే ముసాయిదా పత్రాలను సెబీకి సమర్పించింది.ఆర్‌టీఐ చట్టం కేసులో ఎన్ఎసఈకి తాత్కాలిక ఊరట:



ఎన్ఎసఈ సమాచార హక్కు (ఆర్‌టీఐ) చట్టం పరిధిలోకి వస్తుందన్న కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. సీఐసీ ఆదేశాలను సవాలు చేస్తూ ఎన్ఎసఈ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపేందుకు అంగీకరించిన జస్టిస్ విక్రమ్ నాథ్, సందీప్ మెహతాల ధర్మాసనం.. ఈ విషయంపై 4 వారాల్లో స్పందించాలని సీఐసీతో పాటు ఇతరులను కోరింది. స్టాక్ ఎక్స్ఛేంజీలు ప్రజల లావాదేవీలను నిర్వహిస్తాయి కాబట్టి వీటిని కూడా ఆర్‌టీఐ చట్టం పరిధిలోకి వచ్చే ప్రజా సంస్థలుగానే పరిగణించబడతాయని సీఐసీ 2007లో ఉత్తర్వులు జారీ చేసింది.

దాంతో ఎన్ఎసఈ అప్పట్లోనే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. కానీ, ఈ జూలై 1న సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

# మారుతి సుజుకీ లాభాలకు గండి




**న్యూఢిల్లీ:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం దేశీయ కార్ల తయారీ దిగ్గజ సంస్థ మారుతి సుజుకీ ఇండియా (ఎంఎసఐ)కు పెద్దగా కలిసిరాలేదు. ఈ కాలానికి కంపెనీ అనుబంధ సంస్థలతో కలిసి (కన్సాలిడేటెడ్) రూ.52,469.80 కోట్ల ఆదాయంపై రూ.3,446.9 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే కంపెనీ ఆదాయం 35.9 శాతం పెరిగినా, నికర లాభం మాత్రం 9.11 శాతం తగ్గింది. క్యూ1లో కంపెనీ వాహనాల అమ్మకాలు రికార్డు స్థాయికి చేరినా, ఖర్చులు రూ.35,585 కోట్ల నుంచి రూ.50,000 కోట్లకు పెరిగిపోవడం లాభాలను దెబ్బతీశాయి.

**అమ్మకాలు అదుర్స్:** జూన్ త్రైమాసికంలో కంపెనీ రికార్డు స్థాయిలో 6,82,724 వాహనాలను విక్రయించింది.

గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 29.3 శాతం ఎక్కువ. గత ఆర్థిక సంవత్సరం క్యూ1తో పోలిస్తే చిన్న కార్ల విక్రయాలు 34.1 శాతం, ఎస్‌యూవీల అమ్మకాలు 44.6 శాతం పెరిగాయి. జూన్ త్రైమాసికంలో మారుతి సుజుకీ మార్కెట్ వాటా 38.9 శాతం నుంచి 41.2 శాతానికి పెరిగింది.

# జస్ట్ రూ 1000 సిప్‌తోనే చేతికి రూ 3 కోట్లు 12 మ్యూచువల్ ఫండ్స్ మ్యాజిక్ రిటర్న్స్ ఇలా

మ్యూచువల్ ఫండ్లలో దీర్ఘకాల పెట్టుబడి, క్రమశిక్షణతో కూడిన సిప్ ఎంతటి సంపదను సృష్టించగలదో కొన్ని ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ మరోసారి నిరూపించాయి. నెలకు ఇక్కడ కేవలం రూ. 1000 చొప్పున సిప్ ఇన్వెస్ట్ చేసిన వారికి కూడా 12 మ్యూచువల్ ఫండ్స్ ఊహించని స్థాయిలో రిటర్న్స్ అందించాయి. 12 ఫండ్లలో కనీసం రూ. 1 కోటికి పైగా రిటర్న్స్ రాగా, ఒక ఫండ్ అన్నింటికంటే ఎక్కువగా ఏకంగా రూ. 3 కోట్ల వరకు రాబడి అందించడం విశేషం.మొత్తం 304 ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లను (సెక్టోరల్, థిమాటిక్ ఫండ్స్ మినహా) పరిశీలించగా, కేవలం 12 పథకాలే ఈ అరుదైన ఘనత సాధించాయి. వీటిల్లో మిడ్ క్యాప్, ఫ్లెక్సీ క్యాప్, లార్జ్ క్యాప్, ఈఎల్ఎస్ఎస్, వాల్యూ, లార్జ్ అండ్ మిడ్ క్యాప్, మల్టీ క్యాప్ విభాగాలకు చెందిన ఫండ్స్ ఉన్నాయి.అన్నింటికంటే ఎక్కువగా నిప్పన్ ఇండియా గ్రోత్ మిడ్ క్యాప్ ఫండ్ రిటర్న్స్ ఇచ్చింది. 1995 అక్టోబరులో ఇది ప్రారంభం కాగా అప్పటి నుంచి నెలకు రూ. 1000 సిప్ చేసిన వారికి ప్రస్తుత రాబడి రూ. 2.86 కోట్లుగా ఉంది. ఈ ఫండ్ 22.19 శాతం రిటర్న్స్ అందించింది. ఫ్రాంక్లిన్ ఇండియా మిడ్ క్యాప్ ఫండ్ రెండో స్థానంలో నిలిచింది. 1993 డిసెంబరులో ప్రారంభమైన ఈ స్కీమ్ అదే సిప్ పెట్టుబడిని రూ. 2.38 కోట్లుగా మలిచింది..




# రూ కోటి సంపాదించాలా ఈ 8-4-3

## కాంపౌండింగ్ రూల్ తెలిస్తే చాలా ఈజీ

మ్యూచువల్ ఫండ్లు లేదా ఇతర పెట్టుబడుల ద్వారా రూ. 1 కోటి కార్పస్ సృష్టించాలని చాలా మంది లక్ష్యంగా పెట్టుకుంటుంటారు. అయితే అంత పెద్ద మొత్తం చేరుకునేందుకు ఎంత సమయం పడుతుందో అనేది పెట్టుబడి మొత్తం, రాబడి శాతం, ముఖ్యంగా కాంపౌండింగ్ ప్రభావంపై ఆధారపడి ఉంటుంది. ఇందులో పెట్టుబడిదారులకు ఉపయోగపడే సూత్రాల్లో 8-4-3 రూల్ ఆఫ్ కాంపౌండింగ్ ఒకటి. దీని గురించి మనం ఇప్పుడు చూదాం. ఈ రూల్ ప్రకారం పెట్టుబడి ప్రారంభ దశలో సంపద పెరుగుదల నెమ్మదిగా ఉంటుంది. కొంత కాలం తర్వాత అదే పెట్టుబడి చాలా వేగంగా పెరుగుతుంది. దీనినే కాంపౌండింగ్ మ్యాజిక్‌గా ఆర్థిక నిపుణులు పేర్కొంటారు.ఉదాహరణకు ఏడాదికి 12 శాతం రాబడి వస్తుందని భావించి ప్రతి నెలా రూ. 21250 చొప్పున సిప్ పెట్టుబడి పెడితే తొలి రూ. 33.37 లక్షలు సమకూరేందుకు సుమారు 8 సంవత్సరాలు పడుతుంది. అయితే ఆ తర్వాతి రూ. 33 లక్షలు కేవలం 4 సంవత్సరాల్లోనే చేరతాయి. తర్వాతి రూ. 33 లక్షలు మరో మూడేళ్లలోనే సమకూరతాయి.




అంటే మొత్తం 15 ఏళ్లలో రూ. కోటి కార్పస్ నిర్మించుకోవచ్చు. ఇక్కడితో ప్రయాణం ఆగదు. పెట్టుబడిని కొనసాగిస్తే 21వ ఏడాది నాటికి కార్పస్ రూ. 2.22 కోట్లకు చేరే అవకాశం ఉంటుంది. అంటే రూ. 1 కోటి నుంచి రూ. 2 కోట్లకు చేరుకునేందుకు కేవలం 6 సంవత్సరాలే పడుతుంది. తర్వాత ప్రతి అదనపు రూ. 33 లక్షలు మరింత తక్కువ సమయంలోనే చేరతాయన్నమాట.

# మహిళా బాక్సర్లు భళా ప్రీతి జాస్మిన్ పసిడి పంచ్

కామన్వెల్త్ క్రీడల్లో భారత బాక్సర్ల స్వర్ణాల వేట మొదలైంది. అందరికంటే ముందుగా ఫైనల్‌కు దూసుకెళ్లిన ప్రీతి పవార్ పసిడి పతకం కొల్లగొట్టింది. మహిళల 54 కిలోల విభాగంలో తిరుగులేని ఆటతో ప్రత్యర్థులను బెంబేలెత్తించిన ప్రీతి.. ఫైనల్లోనూ కెనడాకు చెందిన స్కార్లెట్ సవన్నా డెల్గాడోపై పంచ్‌ల వర్షం కురిపించింది. కాసేపటికే జస్మినే లంబోరియా సైతం తగ్గేదేలే అంటూ ఉత్తర ఐర్లాండ్ బాక్సర్‌ను మట్టికరిపించి గోల్డ్ మెడల్ సాధించింది.కామన్వెల్త్ క్రీడల పదోరోజు బాక్సర్ ప్రీతి పవార్ పసిడి పతకంతో మెరిసింది. మహిళల 48 కిలోల విభాగం సెమీపైనల్లో అదిరే పంచ్‌లతో జాంబియాకు చెందిన జ్యాపేను మట్టికరిపించిన ప్రీతి.. ఫైనల్లోనూ



చెలరేగిపోయింది. రెండు రౌండ్లలో జోరు చూపించిన భారత బాక్సర్ ధాటికి కెనడా బాక్సర్ స్కార్లెట్ సవన్నా డెల్గాడో చేతులెత్తేసింది.ఇక 57వ విభాగంలో రెచ్చిపోయిన జస్మినే సైతం స్వర్ణం పట్టేసింది. ఉత్తర ఐర్లాండ్‌కు చెందిన మైఖేల్ వాల్ష్‌కు ఏమాత్రం అవకాశమివ్వని భారత బాక్సర్ 5-0తో గోల్డ్ మెడల్ సొంతం చేసుకుంది. వరల్డ్ ఛాంపియన్ అయిన జాస్మినే కామన్వెల్త్‌లో పసిడి గెలిచి 57 కిలోల విభాగంలో తనకు తిరుగులేదని చాటింది.

వీరిద్దరూ పోడియంపై నిల్చో వడంతో నేరుగా సెమీస్ చేరిన లొవ్లీనా బొర్గొహైన్ కూడా పసిడి సాధించాలని కోరు కుంటున్నారంతా.

# అంతర్జాతీయ కబడ్డీ ప్లేయర్ భార్య ఆత్మహత్య



**రోహతక్:** అంతర్జాతీయ కబడ్డీ ప్లేయంషీలూ బల్‌హరా భార్య 23 ఏళ్ల ముస్కాన్ బల్‌హరా ఆత్మహత్య చేసుకున్నది. రోహతక్ జిల్లాలోని బాహూ అక్బార్‌పుర్ గ్రామంలో ఆమె బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. ఈ ఘటన పట్ల దర్యాప్తు కొనసాగుతోందని రోహతక్ ఎస్పీ గౌరవ్ రాజ్‌పురోహిత్ తెలిపారు. కుటుంబసభ్యుల స్టేట్మెంట్ రికార్డు చేస్తున్నారు. షీలూ బల్‌హరను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటి వరకు పోలీసులు ఎటువంటి ప్రకటన రిలీజ్ చేయలేదు. ముస్కాన్ కుటుంబ సభ్యులు షీలూ ఇంటి ముందు ధర్నా చేశారు.తన కూతుర్ని వేధింపులకు గురి చేసినట్లు ఆరోపించారు. ఫోరెన్సిక్ బృందం ఆ ఇంటిని తనిఖీ చేసింది. ఆధారాలను సేకరించారు. రోహతక్‌లోని పీజీఐఎంఎస్ ఆస్పత్రికి ముస్కాన్ మృతదేహాన్ని తీసుకెళ్లారు. మెహంలోని ఫర్మానా గ్రామానికి చెందిన ముస్కాన్ 2023 డిసెంబర్‌లో షీలూను పెళ్లి చేసుకున్నది. ఆ ఇద్దరికీ 9 నెలల కుమారుడు ఉన్నాడు. షీలూ తొలుత జూడో, రెజ్లింగ్‌లో శిక్షణ పొందాడు. ఆ తర్వాత అతను తన కెరీర్‌ను కబడ్డీపై ఫోకస్ పెట్టాడు. షీలూకు 'హర్యానా ఆలా చీతా'గా పేరున్నది. కబడ్డీలో ప్రత్యర్థి ఆటగాళ్లను ఈజీగా పట్టేస్తాడు. భారత జట్టు తరపున విదేశాల్లోనూ అతను మ్యాచ్‌లు ఆడాడు. ఆత్మహత్య చేసుకోవడానికి ముందు రోజు .. ముస్కాన్ తన ఇన్‌స్టాలో ఓ పంజాబీ పాటకు చెందిన రీల్‌ను పోస్టు చేసినట్లు తెలిసింది.

# జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రాకు సిల్వర్ యశ్వీర్ సింగ్‌కు కాంస్యం



**గ్లాస్‌గో:** భారత జావెలిన్ స్టార్ త్రోయర్ నీరజ్ చోప్రా.. కామన్‌వెల్త్ క్రీడల్లోరజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఇదే ఈవెంట్‌లో మరో ఇండియన్ అథ్లెట్ యశ్వీర్ సింగ్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. తన చివరి త్రోతో యశ్వీర్ అనూహ్య రీతిలో మెడల్‌ను సొంతం చేసుకున్నాడు. టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం గెలిచిన 28 ఏళ్ల నీరజ్ చోప్రా .. కామన్వెల్త్ గేమ్స్‌లో రెండో అటెంప్ట్‌లో 85.83 మీటర్ల దూరం జావెలిన్‌ను విసిరాడు. పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ నుంచి గట్టి పోటీ ఉంటుందని భావించారు. కానీ పాక్ అథ్లెట్ అనుకోని రీతిలో నిష్క్రమించాడు. ఇటీవల వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన శ్రీలంక అథ్లెట్ రుమేశ్ తరంగ పతిరగే సత్తా చాటాడు. అతను జావెలిన్‌ను 89.75 మీటర్ల దూరం విసిరి బంగారం పతకాన్ని కైవసం చేసుకున్నాడు.గ్లాస్‌గోలో ప్రస్తుతం చల్లని వాతావరణం ఉన్నది. బలమైన గాలులు కూడా వీస్తున్నాయి. ఇలాంటి వాతావరణంలో జావెలిన్‌ను సుమారు 90 మీటర్ల దూరం వరకు విసరడం అంత సులువైన అంశం కాదు. ఈ సీజన్‌లో జావెలిన్‌ను 90 మీటర్ల మార్క్ దాటించిన ఏకైక క్రీడాకారుడి జాబితాలో రుమేశ్ తరంగ ఉన్నాడు. ఇక ఈవెంట్‌లో 24 ఏళ్ల యశ్వీర్ అసాధారణ ప్రతిభ కనబరిచాడు. తొలిసారి కామన్‌వెల్త్ గేమ్స్ ఆడుతున్న అతను.. అందర్నీ స్టన్ చేస్తూ తన జావెలిన్‌ను 85.41 మీటర్ల దూరం విసిరాడు. తన చివరి ఆరో ప్రయత్నంలో అతను ఆ దూరానికి జావెలిన్‌ను విసిరి ఇండియాకు పతకాల సంఖ్యను పెంచేశాడు.

# భారత్ ఖాతాలో మరో రెండు పసిడి పతకాలు




గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత్ ఖాతాలో మరో రెండు స్వర్ణాలు చేరాయి. ఇవాళ బాక్సింగ్ విభాగంలో భారత్ ఈ రెండు పసిడి పతకాలను సాధించింది. తొలుత మహిళల 54 కేజీల విభాగంలో ప్రీతి పవార్ గోల్డ్ మెడల్ గెలిచింది. తుదిపోరులో కెనడాకు చెందిన స్కార్లెట్ సవన్నా డెల్గాడోను ప్రీతి చిత్తుగా ఓడించింది. అనంతరం మహిళల 57 కేజీల విభాగంలో జైస్మిన్ లాంబోరియా భారత్‌కు పసిడిని అందించింది.

ఫైనల్ లో నార్తర్న్ ఐర్లాండ్ కు చెందిన మైఖేలా వాల్ష్ పై జైస్మిన్ విజయం సాధించింది.

# ట్రిపుల్ జంపులో డబుల్ బొనాంజా డెకాథ్లాన్‌లో తొలి పతకం



కామన్వెల్త్ క్రీడల్లో భారత అథ్లెట్లు అదరగొట్టారు. ట్రిపుల్ జంప్ క్వాలిఫయింగ్‌లో మెరిసిన ప్రవీణ్ చిత్రవేల్ , సెల్వ ప్రభు తిరు మరన్‌లు ఫైనల్లోనూ సత్తా చాటి పత కాలు సాధించారు. శనివారం జరిగిన ఫైనల్లో ప్రవీ ణ్ 16.58 మీటర్లు, సెల్వ 16.52 మీటర్ల దూరం దూకి వరసగా రెండు, మూడు స్థానా ల్లో నిలిచారు. డెకథ్లాన్‌లో దేశానికి మొట్ట మొదటి పతకం అందించాడు తేజస్విన్ శంకర్ పోడియం మీద ఈ ముగ్గురూ సగర్వంగా పతకాలు స్వీకరించి మువ్వన్నెల జెం డాను రెపరెపలాడించారు.గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ క్రీడ ల్లో భారత క్రీడాకారులు పదో రోజు కూడా పతకాల వేట కొనసాగించారు.

బాక్సర్లు ప్రీతి పవర్, జాస్మినె లంబోరియాలు స్వర్ణాలు అం దించగా.. ట్రిపుల్ జంప్‌లో ప్రవీణ్ చిత్రవేల్ రజతం, సెల్వ ప్రభు కాంస్యంతో మెరిశారు.

ఉత్కంఠగా సాగిన ఫైనల్లో ప్రవీణ్ ప్రవీణ్ 16.58 మీటర్లు, సెల్వ 16.52 మీటర్ల దూరంతో వరసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. మొదట 16.05 మీటర్లు దూకిన ప్రవీణ్.. నాలుగో ప్రయత్నంలో 16.58 మీట ర్ల మార్క్ అందుకున్నాడు. సెల్వ సైతం 15. 87 మీటర్ల నుంచి.. నాలుగో ప్రయ త్నంలో 16.52 మీటర్ల దూరంతో కాంస్యం గెలిచాడు.

# భవిష్యత్తులో వైభవ్ సూర్యవంశీ కెప్టెన్ అవుతాడేమో ఈస్ట్ జోన్ సెలెక్టర్

దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్ జట్టుకు భారత యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించడంపై వస్తోన్న విమర్శలకు ఆ జట్టు సెలెక్టర్ ప్రవంజన్ మల్లిక్ సమాధానమిచ్చారు. జట్టు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. వైభవ్ భవిష్యత్తులో కెప్టెన్ కూడా అవుతాడని అభిప్రాయపడ్డారు. స్టార్ బ్యాటర్ ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా వ్యవహరించనున్న ఈస్ట్ జోన్ జట్టుకు వైభవ్ వైస్ కెప్టెన్‌గా ఎంపికైన సంగతి తెలిసిందే. అయితే 15 ఏళ్ల వయసులోనే ఇంత పెద్ద బాధ్యత ఇవ్వడం సరైన నిర్ణయం కాదంటూ సోషల్ మీడియాలో పలువురు మాజీ క్రికెటర్లు, అభిమానులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

'వైభవ్‌ను కెప్టెన్‌గా నియమించలేదు. వైస్ కెప్టెన్ మాత్రమే. కెప్టెన్ ఇషాన్ కిషన్ వికెట్ కీపర్ కావడంతో రోజంతా మైదానంలో చురుకుగా ఉంటాడు. వైభవ్ మొత్తం మ్యాచ్‌కు నాయకత్వం వహించాల్సిన పరిస్థితి ఉండదు. చిన్న వయసులోనే బాధ్యతలు ఇవ్వడం అతడిని మరింత పరిణతి చెందిన ఆటగాడిగా తీర్చిదిద్దుతుంది. దేశం కోసం బాగా ఆడాలనే




తపన వైభవ్‌లో ఉంది. యువ ఆటగాళ్లకు బాధ్యతలు అప్పగించడం చాలా ముఖ్యం. అందుకే ఈ అవకాశాన్ని కల్పించాం. వైభవ్ సూర్యవంశీ భవిష్యత్తులో కెప్టెన్ అవుతాడేమో! అతడి ప్రతిభ అసాధారణం. వైభవ్ ఇప్పటికే బిహార్ ఫస్ట్‌క్లాస్ జట్టుకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాన్ని చెప్పే హక్కు ఉంది. వాటిని మేము గౌరవిస్తాం. అయితే జట్టుకు ఏది మంచిదో అదే చేశాం. ఇది సెలక్షన్ కమిటీ సభ్యులందరూ కలిసి తీసుకున్న నిర్ణయం' అని ప్రవంజన్ స్పష్టం చేశారు.కాగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఈస్ట్ జోన్ సెలక్షన్ కమిటీ సమావేశంలో ప్రవంజన్ మల్లిక్‌తో పాటు దిబ్యేందు చక్రవర్తి, మనీష్ వర్ధన్, అలోక్ సాహా, అనంత్ ప్రకాశ్ పాల్గొన్నారు. అయితే ఆగస్టు 23 నుంచి సెప్టెంబర్ 9 వరకు ఈ దులీప్ ట్రోఫీ జరగనుంది.

# పాకిస్థాన్ క్రికెటర్‌ను హత్తుకున్న జెమీమా రోడ్రిగ్స్

భారత మహిళా స్టార్ క్రికెటర్ జెమీమా రోడ్రిగ్స్.. పాకిస్థాన్ క్రికెటర్ ఫాతిమా సనాను హత్తుకుంది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ది హండ్రెడ్ లీగ్ టోర్నీలో భాగంగా సదర్న్ బ్రేవ్, బర్మింగ్‌హామ్ ఫినిక్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. మ్యాచ్ ముగిసిన తర్వాత ఇరు జట్ల ప్లేయర్లు పరస్పరం అభినందించుకుంటుండగా, జెమీమా- ఫాతిమా ఒకరినొకరు పలకరించుకుని ఆలింగనం చేసుకున్నారు.2025లో పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరిన సంగతి తెలిసిందే. ఆసియా గేమ్స్ నాటి నుంచి ఇరు జట్ల ప్లేయర్లు షేక్ హ్యాండ్ కూడా ఇచ్చుకోవడం మానేశారు. ఈ క్రమంలో ఫాతిమా సనాను జెమీమా హగ్ చేసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. ముందుగా బ్యాటింగ్ చేసిన సదర్న్ బ్రేవ్.. 100 బంతుల్లో 3 వికెట్ల నష్టానికి 140 పరుగులు చేసింది. లిజెల్ లీ (43), మాయా




బూషియర్ (45) రాణించగా, జెమీమా రోడ్రిగ్స్ 18 బంతుల్లో 28 పరుగులతో అజేయంగా నిలిచింది. బర్మింగ్‌హామ్ ఫీనిక్స్ తరఫున ఫాతిమా సనా మూడు సెట్ల (15 బంతులు) బౌలింగ్‌లో 33 పరుగులు ఇచ్చింది. 141 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బర్మింగ్‌హామ్ ఫీనిక్స్‌కు టామీ బీమాంట్ (22), డవీనా పెరిన్ (52) శుభారంభం అందించినా, ఆ తర్వాత వరుసగా వికెట్లు కోల్పోయింది. నిర్ణీత 100 బంతుల్లో 5 వికెట్లకు 116 పరుగులకే పరిమితమైంది. దీంతో సదర్న్ బ్రేవ్ 24 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ సీజన్‌లో వరుసగా నాలుగో విజయాన్ని నమోదు చేయగా, బర్మింగ్‌హామ్ ఫీనిక్స్ ఇంకా గెలుపు ఖాతా తెరవలేదు.

TGTEL/25/A4111
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక

# హాలీవుడ్ స్టార్‌తో నా తండ్రి విజయ్‌ను డైరెక్ట్ చేయాలనుంది జేసన్ సంజయ్



తమిళనాడు ముఖ్యమంత్రి కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ తనయుడు జేసన్ సంజయ్ తన దర్శకత్వంలో రాబోతున్న సిగ్మా సినిమాతో పాటు తన భవిష్యత్తు కలల ప్రాజెక్ట్ గురించి ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. హాలీవుడ్ ప్రముఖ యాక్షన్ హీరో జాసన్ స్టాథమ్‌తో భవిష్యత్తులో సినిమా చేసే అవకాశం వస్తే, తమిళ సినిమా నుంచి ఏ హీరోను ఎంచుకుంటావని ఇంటర్వ్యూలో భాగంగా ఆయనను ప్రశ్నించారు. అయితే ఈ ప్రశ్నకు ఏమాత్రం ఆలోచించకుండా వెంటనే తన తండ్రి విజయ్ పేరును జేసన్ సంజయ్ చెప్పారు. తన తండ్రి విజయ్, హాలీవుడ్ నటుడు జాసన్ స్టాథమ్ కలిసి పనిచేస్తే ఆ కలయిక చాలా అద్భుతంగా ఉంటుందని, అదే తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని ఆయన వెల్లడించారు. అయితే తాను ఈ సమాధానం చెప్పిన తర్వాత సోషల్ మీడియాలో రకరకాల మీమ్స్, జోక్స్ వస్తాయని తనకు ముందే తెలుసని ఆయన సరదాగా నవ్వుతూ వ్యాఖ్యానించారు. ఇక నటనపై ఆసక్తి లేకపోవడం వల్లే తాను దర్శకత్వం వైపు అడుగులు వేసినట్లు చెప్పారు. చిన్నప్పటి నుంచి సెట్స్‌లో తిరగడం వల్ల ఫిలింమేకింగ్‌పై మక్కువ పెరిగిందని, కెనడాలో దీనిపై శిక్షణ తీసుకున్నానని తెలిపారు. ప్రస్తుతం సందీప్ కిషన్ హీరోగా 'సిగ్మా' సినిమాతో దర్శకుడిగా ఆయన ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నారు.

## వారు బొద్దింకలతో సమానం నీట్ నిరసనకారులపై బాలీవుడ్ నటుడు ఆగ్రహం



నీట్ పేపర్ లీక్ అంశంపై జరిగిన నిరసనలకు మద్దతు తెలుపుతున్న వారిపై ప్రముఖ నటుడు ముఖేష్ ఖన్నా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిరసనలకు మద్దతు ఇచ్చినవారిని ఆయన 'బొద్దింకలు'గా అభివర్ణించారు. విద్యార్థుల ముసుగులో కొందరు వ్యక్తులు ప్రభుత్వాన్ని అస్థిరపరిచే అజెండాతో ఈ ఆందోళనలను నడిపిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక వీడియోను విడుదల చేశారు. తాను దేశంలో లేనప్పటికీ, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ మరియు యూట్యూబ్ ద్వారా పరిణామాలను గమనిస్తున్నానని ముఖేష్ ఖన్నా తెలిపారు. నీట్ పేపర్ లీక్ అనే అసలు సమస్యపై నిజంగా బాధపడుతున్న విద్యార్థులు కాకుండా, వేరే ఉద్దేశాలతో కొందరు రోడ్డెక్కి బూతులు మాట్లాడటం, అనుచితంగా ప్రవర్తించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. నిరసనల పేరుతో కొందరు వ్యక్తులు యువతను పావులుగా వాడుకుంటూ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కుట్ర పన్నుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇలాంటి వారిని ఇళ్లలోని బొద్దింకలను బయటకు విసిరినట్లే సమాజం నుండి తన్ని తగలెయ్యాలని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో విద్యార్థులను ఉద్దేశించి ముఖేష్ ఖన్నా కీలక హెచ్చరికలు జారీ చేశారు. ఆందోళనల పేరుతో వారు చేస్తున్న పనులు, మాట్లాడుతున్న మాటలు వారి భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తాయని హెచ్చరించారు. ఇలాంటి చర్యల వల్ల భవిష్యత్తులో ఉద్యోగాలు రావడంలో ఇబ్బందులు ఎదురవుతాయని, పోలీసుల నుంచి లేదా ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందదని స్పష్టం చేశారు. కెరీర్ నాశనం కాక ముందే విద్యార్థులు ఈ వివాదాల నుంచి బయటపడాలని ఆయన హితవు పలికారు.

# అనుపమ తరుణ్ భాస్కర్‌ల క్రేజీ కళ్యాణం టీజర్ రిలీజ్




యువ నటి అనుపమ పరమేశ్వరన్, నటుడు, దర్శకుడు తరుణ్ భాస్కర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'క్రేజీ కళ్యాణం'. అఖిల్ రాజ్, సీనియర్ నటుడు నరేష్ వీకే తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు బద్రప్ప గాజుల దర్శకత్వం వహిస్తుండగా, బూసమ్ జగన్ మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ శనివారం ప్రేక్షకుల ముందుకు వచ్చి సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంటోంది. పెళ్లి వేడుకల నేపథ్యంలో సాగే ఆసక్తికరమైన సంఘటనలతో, పూర్తిగా నవ్వులు పంచే ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని దర్శకుడు తీర్చిదిద్దినట్లు టీజర్ చూస్తే స్పష్టంగా అర్థమవుతుంది. పెళ్లి అనగానే వచ్చే సందడి, ఆ వెనుక జరిగే సరదా గొడవలు, అనుపమ మరియు తరుణ్ భాస్కర్ ల మధ్య వచ్చే కామిక్ టైమింగ్ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. నరేష్ వీకే మరియు అఖిల్ రాజ్ పాత్రలు ఈ కథకు మరింత బలాన్ని చేకూరుస్తున్నట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. ఈ సినిమాలోని వినోదాత్మక సన్నివేశాలకు తగ్గట్టుగానే ప్రముఖ సంగీత దర్శకుడు సురేశ్ బొబ్బిలి అదిరిపోయే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ అందించారు. టీజర్‌లోని ప్రతీ డైలాగ్ మరియు విజువల్స్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేశాయి. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ తో పాటు సినిమా రిలీజ్ డేట్‌ను కూడా మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారు.

## కొరియన్ కనకరాజు ట్రైలర్ అదిరింది డ్యూయల్ షేడ్స్ కామెడీతో అంచనాలు పెంచిన వరుణ్




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కిస్తున్న ఇండో–కొరియన్ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ కొరియన్ కనకరాజు పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని కలిగించగా.. తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై ఉన్న హైప్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. తాజా ట్రైలర్‌ను బట్టి చూస్తే.. ఈ సినిమా పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందినట్లు తెలుస్తోంది. అనంతపురానికి చెందిన ఓ సాధారణ యువకుడు, కొరియన్ మాఫియా ప్రపంచం మధ్య జరిగే ఆసక్తికర పరిణామాలే కథకు ప్రధాన బలంగా కనిపిస్తున్నాయి. హారర్, కామెడీ, యాక్షన్ అంశాలను దర్శకుడు మేర్లపాక గాంధీ వినోదాత్మకంగా రూపొందించినట్టు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ రెండు విభిన్న షేడ్స్‌లో కనిపించనున్నట్లు ట్రైలర్ సూచిస్తోంది. ఒకవైపు అనంతపురం యువకుడిగా మాస్ బాడీ లాంగ్వేజ్‌తో అలరిస్తూనే, మరోవైపు కొరియన్ మాఫియా డాన్ పాత్రలో స్టైలిష్ లుక్, స్వాగ్‌తో ఆకట్టుకున్నారు. రెండు పాత్రలకు భిన్నమైన హావభావాలు, బాడీ లాంగ్వేజ్, మేకోవర్‌తో వరుణ్ తేజ్ చూపించిన వైవిధ్యం అభిమానులను ఆకట్టుకుంటోంది. ట్రైలర్‌లో నటుడు సత్య చెప్పిన పంచ్ డైలాగులు నవ్వులు పూయిస్తున్నాయి. ఆయన కామెడీ టైమింగ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ట్రైలర్‌ను చూసిన ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. హీరోయిన్ రిథికా నాయక్ తన గ్లామర్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు మంచి ఆదరణ పొందగా, ట్రైలర్‌లో ఎస్. థమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ముఖ్యంగా యాక్షన్, హారర్ సన్నివేశాల్లో థమన్ సంగీతం సినిమాకు అదనపు బలంగా కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ట్రైలర్‌లో కనిపించిన విజువల్స్, సెట్స్, సాంకేతిక నాణ్యత సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలియజేస్తున్నాయి. ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'కొరియన్ కనకరాజు' ఇప్పటికే మంచి పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత పెరిగాయి. హారర్, కామెడీ, యాక్షన్, ఎమోషన్‌లతో కూడిన పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ట్రైలర్‌కు వస్తున్న స్పందన చూస్తుంటే.. వరుణ్ తేజ్ ఖాతాలో మరో విజయవంతమైన చిత్రం చేరే అవకాశాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## మహేష్ బర్త్‌డే కౌంట్‌డౌన్ మొదలు వారణాసి నుంచి స్పెషల్ ట్రీట్ ఉంటుందా ఫ్యాన్స్‌లో ఉత్కంఠ



సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే నెల ఆగస్టు వచ్చేసింది. ప్రతి ఏడాది ఆగస్టు 9న మహేష్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో భారీ స్థాయిలో సందడి నెలకొంటుంది. ఈసారి కూడా అభిమానులు ఎస్ఎస్ఎంబీ మంత్ పేరుతో సెలబ్రేషన్స్ ప్రారంభించగా, అందరి దృష్టి ఇప్పుడు ఒకే విషయంపై ఉంది.. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వారణాసి' సినిమా నుంచి ఏదైనా ప్రత్యేక అప్‌డేట్ వస్తుందా అని దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న 'వారణాసి' ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచింది. అడ్వెంచర్ నేపథ్యంలో భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రంపై దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆసక్తి నెలకొంది. 'ఆర్ఆర్ఆర్' వంటి ప్రపంచవ్యాప్త విజయానంతరం రాజమౌళి తెరకెక్కిస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి. మహేష్ బాబు కూడా ఈ సినిమా కోసం పూర్తిగా కొత్త లుక్, ప్రత్యేకమైన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో కనిపించనున్నట్లు సమాచారం. చిత్ర బృందం ఇప్పటికే సినిమా షూటింగ్‌లో కీలక భాగాన్ని పూర్తి చేసినట్లు సమాచారం. ప్రస్తుతం మరికొన్ని భారీ యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా లుక్ గోప్యంగా ఉండేలా రాజమౌళి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారని, అందుకే మహేష్ బాబు ఇటీవల కాలంలో పబ్లిక్ ఈవెంట్లకు కూడా చాలా తక్కువగా హాజరవుతున్నారని తెలుస్తోంది.

మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన సినిమాలకు సంబంధించిన పోస్టర్, టీజర్ లేదా గ్లింప్స్ విడుదల చేయడం గత కొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా 'వారణాసి' నుంచి ప్రత్యేక అప్‌డేట్ ఉంటుందనే ఆశతో అభిమానులు ఎదురుచూస్తున్నారు. అయితే ఇప్పటివరకు చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఈసారి కూడా ఫస్ట్ లుక్, పోస్టర్ లేదా చిన్న గ్లింప్స్ విడుదల చేస్తారా లేక మరికొంత సమయం వేచి చూడాలని చెబుతారా అనే ఉత్కంఠ అభిమానుల్లో నెలకొంది. ఈ చిత్రంలో ప్రముఖ నటి ప్రియాంక చోప్రా కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయ వేదికలపై ఆమె ఈ సినిమా గురించి, రాజమౌళి విజన్ గురించి ప్రస్తావిస్తూ ఆసక్తిని పెంచుతున్నారు. దీంతో 'వారణాసి'పై గ్లోబల్ మార్కెట్‌లో కూడా మంచి బజ్ ఏర్పడుతోంది.

# టాక్సిక్ ట్రైలర్ డేట్ ఫిక్స్ బాక్సాఫీస్ పై యష్ సునామీ



కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ వరల్డ్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్–అప్స్' చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా ఒక అదిరిపోయే అప్డేట్ అందించారు. సినిమా ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర యూనిట్ తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్ ను అధికారికంగా ప్రకటించడంతో పాటు, ఒక సరికొత్త పోస్టర్ ను విడుదల చేసి సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చారు. గీతూ మోహన్ దాస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ సాలిడ్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే సినీ వర్గాలలో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. రీసెంట్‌గా రామాయణ ప్రాజెక్ట్ తో పాటు రావణాసురుడి పాత్రలో యష్ గెటప్ మరియు ప్రెజెన్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ సినిమా కంటే ముందే బాక్సాఫీస్ ముందుకు రాబోతున్న 'టాక్సిక్' తో యష్ ఏ స్థాయిలో విధ్వంసం సృష్టిస్తాడనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో తాజాగా విడుదల చేసిన బ్లాక్ అండ్ వైట్ పోస్టర్ సినిమా మూడ్ ఏంటో స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ పోస్టర్ తో పాటు మేకర్స్ అనౌన్స్ చేసిన వివరాల ప్రకారం, ఈ భారీ బడ్జెట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా ట్రైలర్ ను వచ్చే ఆగస్టు 8, 2026 న అత్యంత గ్రాండ్ గా లాంచ్ చేయనున్నారు. ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి వంటి స్టార్ హీరోయిన్లు, నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ మరియు మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఇక కేజీఎఫ్ లాంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత కేవీఎన్ ప్రొడక్షన్స్ తో యష్ చేస్తున్న ఈ ప్రాజెక్ట్ పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి.

## ఓటీటీలోకి అఖిల్ రూ.100 కోట్ల సినిమా లెనిన్ ఎందులో వస్తోందంటే





టాలీవుడ్ హీరో అఖిల్ అక్కినేని కెరీర్ లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన సాలిడ్ యాక్షన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ 'లెనిన్'. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించింది. ఎన్నో అంచనాల మధ్య థియేటర్లలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా, అఖిల్ కెరీర్ లోనే తొలి వంద కోట్ల గ్రాస్ క్లబ్ లో చేరి సరికొత్త రికార్డ్ సృష్టించింది. థియేటర్లలో ప్రేక్షకులను ఉర్రూతలూగించిన ఈ చిత్రం, ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ ద్వారా ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమైంది. ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ 'జీ5' (జుజు5) దక్కించుకుంది. ఈ మేరకు మేకర్స్, జీ5 అధికారికంగా స్ట్రీమింగ్ డేట్‌ను ప్రకటించారు. ఆగస్ట్ 7 నుంచి ఈ బ్లాక్ బస్టర్ మూవీ జీ5 ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు తెలిపారు. థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన ప్రేక్షకులు మరియు అక్కినేని అభిమానులు ఓటీటీలో చూసి ఎంజాయ్ చేయడానికి ఇది చక్కటి అవకాశం అని చెప్పవచ్చు. ఇక ఈ చిత్రానికి ఎస్.ఎస్. థమన్ అదిరిపోయే సంగీతం అందించగా, సూర్యదేవర నాగవంశీ మరియు నాగార్జున సంయుక్తంగా ఈ భారీ చిత్రాన్ని నిర్మించారు. అఖిల్ కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా నిలిచిన ఈ సినిమా ఓటీటీలో ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో వేచి చూడాలి.

# ఆగస్టులో బాక్సాఫీస్ సందడి

## వరుణ్ తేజ్ నుంచి యష్ వరకు భారీ సినిమాల జాతర

సినీ అభిమానులకు ప్రతి నెల కొత్త సినిమాలతో వినోదం అందుతుంటుంది. ముఖ్యంగా థియేటర్లలో విడుదలయ్యే పెద్ద చిత్రాల కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. జూలై నెలలో విడుదలైన విజయ్ దళపతి 'జననాయగన్', కిరణ్ అబ్బవరం 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రాలు మంచి స్పందనతో పాటు బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకున్నాయి. ఇప్పుడు అదే జోష్‌ను కొనసాగిస్తూ ఆగస్టు నెలలో కూడా పలు క్రేజీ సినిమాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఇక ఈ నెలలో విడుదల కానున్న ప్రధాన చిత్రాలు చూస్తే.. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన ఇండో–కొరియన్ హారర్ కామెడీ చిత్రం 'కొరియన్ కనకరాజు' ఆగస్టు 7న థియేటర్లలోకి రానుంది. టైటిల్, పోస్టర్లు, ప్రచార చిత్రాలతో ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ సినిమాలో రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తుండగా, దక్ష నగార్కర్ ప్రత్యేక గీతంలో సందడి చేయనున్నారు. ఎస్. థమన్ అందించిన సంగీతం సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఇక తమిళ స్టార్ సూర్య హీరోగా, వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందిన ద్విభాషా చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.




'కరుప్పు' విజయానంతరం సూర్య నటిస్తున్న ఈ చిత్రంలో ఆయన స్టైలిష్ లుక్‌లో కనిపించనున్నారు. మమతా బైజు కథానాయికగా నటిస్తుండగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. రవితేజ హీరోగా, దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి' ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై అభిమానుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన పాటలు, ప్రచార కంటెంట్‌కు మంచి స్పందన రావడంతో సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు 'కేజీఎఫ్' సిరీస్‌తో దేశవ్యాప్తంగా భారీ క్రేజ్ సంపాదించుకున్న యష్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'టాక్సి క్' ఆగస్టు 26న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఆసక్తిని మరింత పెంచుతోంది.

Printed by Published by Derangula Rani on behalf of Derangula Rani, printed at and published at 45-238/3, Srinivas Nagar, Jagathgirigutta, Qutubullapur editor Derangula Rani.VASISTA PRINTERS18-97, #306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, RANGAREDDY, TELANGANA - 500060 TGTEL/25/A4111